ద్విపద (శీకరరుచిపాంద్ర చిరయశోంచి
అకారచంద్రరా - మయభాసు - రెంది 'రుక్మాంగదచరిత్రము.'

మ. అమలోదాత్తమనీష మైనుభ...కా వ్యప్రౌఢిశ్యాగ...శి
ల్పమునంబారగుఁడంగ శానిదుఁడనా పస్తంబసూత్రుండగా
తమగోత్రుండమహేశ్వరాంఘ్రికమల ధ్యానైకశీలుండన
న్నమకుంగొమ్మనమంత్రికిన్ సుతుఁడఁది - శాఖ్యాడసన్మాన్యుఁడన్
'ఉత్తరరామాయణము.'

హల్లునకు

సీ. కూరిమితమ్ముఁడు గుంటూరివిభుఁడుకొ, మ్మనదండనాదుండు-మహితకీర్తి.
'విరాటపర్వము'

మ అనతారాతివసుంధరారమణస ప్తాంగాపహారక్రియా
ఘనసంరంభవిజృంభమాణపటుదోః ఖడ్గద్వితీయార్జునుం
డనవేమాధిపరాజ్యభారభరణ వ్యాపారదక్షుండు పె
ద్దనమంత్రీశుఁడుమామిడన్నసుతుఁడే - తన్మాతృఁడేచూడఁగన్. 78

విభాగవడి. 'నైషధము'

లక్ష—ఆ. ఇచ్చెనపుడుదోసె డేసీపెసున్నలు నేబ
దేసిమణులు నెలమి ద్విజులకనఁగ
సరవితోఁ బ్రమాణ సంఖ్యాపదములపై
నగువిభాగయతులు గననివేళ. 79

గీ. నీవుచేసినదోషంబు నీకెయుండె। దీర్ఘదోషంబుమాకునిం - తేసియేల
మొగమునందున్న నీదైన్య ముద్రఁజూచి। కరుణజనియింపఁగాచితిధరణినాథ.
'హరిశ్చంద్రోపాఖ్యానము'

గీ. అప్పటికియ్యకొంటిగా కబ్జవదన
ఋషులపాళెంబులేయింత - లేసిపనులు
కొసరకాఁబోతునాఁబోతుఁ గఱ్ఱియ్యకలాడ
నడిమిలేఁబెయ్య దెసవచ్చె నాకుఁ బ్రియుఁడు 81 'శశిఖండము'

గీ. కొదమసంపెంగపూవుల గుత్తి పుష్ప! లావియొకొ— లెశ్రీవత్స లాంఛనునకు
దర్శనంబిచ్చెమత్ప్రియా - ధరములి తె! లేసిగలవని తెలిపెను - లీలతోడ.
'రాధామాధవసంవాదము'

అనునాసికవళ్ళు

లక్షు—క కవిసమ్మతులంగృతు లన్
టవర్గచతురక్షరములు కాపలిసున్నం
గవసినయెడనణుబద్దకు
లవుఁగవియనునాసికాక్షరములు మహేశా 93

క బలవంతుఁడైనవాలికిఁ గంగుగ్రీవుసుగ్రీవుడు నలుది
క్కులకుంబారిమహీమం । డలమెల్లనుజూచినాడ - నాథనరేంద్రా
'మల్లిఖార్జునభట్టకిష్కింధాకాండ'

సీ నిగమచోరకునిఖం - డించినయలతియో,
వాబ్ధిలోఁగిరిమోచి నట్టియలతో 'సూరన్నపరమయోగివిలాసము'

ఉ హస్తగృహీ పుస్తకము నందులిఖించినయట్టినీలకం
ఠ స్తముసుంబరింపుచుఘ - నస్థిరధీగుణవైభవోన్నతుల్
వి స్తరిలంగఁజాలకుల వేవురలోఁశిరియాలుఁడొప్పెన
ధ్వ స్తవిపక్షపంచుఁడ గ్రహంబులలోనమురాజుకై వడిన్. 86
'శ్రీనాథునిహారవిలాసము'

శా. శ్రీరంగేశ్వరనాభిపంకజరజ శ్రీకంబెఁజోళేంద్రత
న్వీరాజత్కుచపాళిమంజరులకం - బెఁ సహ్యభూభృత్తటీ
నీరంధ్రోజ్జ్వలగైరికద్రవముకం - బెఁ వన్నెఁగావించెఁగా
వేరీతోయముకృష్ణరాజుఁడహితో ద్వీనాధరక్త ప్రభన్.
'పారిజాతాపహరణము'

కాకుస్వరవడి

లక్షు—క శోకభయసంశయాగులఁ
బ్రాకటముగఁబశ్నలందుఁ బ్రభవించుస్వరం
బేకాకువందుఁబోడమ్ముం
గాకుస్వరయతులనంగ గర్వవిభంగా

మ. అనుమానింపక తోడఁబుట్టువుఁగా - దాతున్నితూఁట్లాడ నెం
దును గొన్నెత్తు శుభాఖలై పరపనిం దుర్వింద్రకంటైత్యులన్
మునులవ్వీరు భజింపరో క్రతువులా చోదంబు గోనమ్మహా
త్మునిఁ జేయింపరొ యూర్ధ్వలోకమగా - దోయేలదో నాకమున్. 89

'శాంతిపర్వము'

ద్విపద అట్టినావిరాదనీ - వాయెదిర్నైద? పట్టిచట్టలువాడి పాన్నైచెదను.

'రంగనాథుని రామాయణము'

ఉ. అక్కటగంధవాహాశగ - నాహారిణాంకనిఁగూడి 'మనుచరిత్ర'

ఉ. అప్పుడుభీష్ము లేమి హృదయంబునుమ్మలికఁ బుట్టఁగా
నెప్పటిచందమా విడిచి యేడ్తెగదక్షిణచూపులొండొరున్
రెప్పలుమాటు సన్ గొలయ సీసుకుపాల్పడి [illegible]
దిప్పరిశోంమ రావ [illegible] - దేయ [illegible] ర్షఁ బంగిగంగఖున్ 'ద్రోణపర్వము'

శా. ఏణీశాబకలోలనేత్రకనుఁగొం - చేవీకువి [illegible] సగల్
మాణిక్యోజ్జ్వలకర్ణకుండలులు సంబంధాసి ధేనుల్ రణ
ద్వీణాపాణులు చంద్రకాంతమలశిరో వేష్టల్ త్రిపుండాంకితుల్
వ్యాణిముఖ్యాస్త్రరతారహారలు శివధ్యానైకనిష్ఠాపరుల్ 93

'పారిజాతాపహరణము.'

నిత్యవడి

లక్ష—క. విదితముగ నేనియనియొక
పదమన్యపదంబుతోడ పద్యంబులలో
నదుకు నెడ నిరుచెరంగులఁ
బొదవున్ నిత్యయతి యుగభుజగవిభూషా. 94

గీ. రాజవరుఁడైన పార్థివ రాజుగాని। యీతఁడని సేయఁగాఁదగఁ - డేనివీని
నెల్లవారలుఁ జూడఁగ నీతుణంబు। రాజుఁ జేయుదు నేఁడంగ రాజ్యమిచ్చి

'ఆదిపర్వము'

గీ. ఎట్టియపరాధ మొనరించె - నేనితల్లి
కొడుకుఁ శపియింపదిట్టంగిఁ గూరిబుద్ధి
నతివ సత్యంబుఁ జెప్పుమెవ్వతెవు నీవు
నాత్మఁడును శాపభీతిన నలినవేత్ర 88 'కాశీఖండము.'

రెండోవిధమునకు.

మ. తన్లోకిన మానితంబగు నాతపోమహి మంద్రిలోకపరాభవం
బేనుజేయఁగఁ బూనిచేసితి నట్టిదొక్క ప్రతిజ్ఞమున్

దీని నెట్టులఁ గ్రిమ్మరింతుమ - దీయభాషిత మెన్నఁడు
న్నేని మోఘము గాదు దిగ్గర - జేరవిందు ప్రిలెఱుఁగఁగాన్. 'ఆది'

శా. వానప్రస్థునిఁ జంపి యొక్కవడితో స్వర్నాథుఁ డుందు ప్రింగు ధా
త్రీనాథుండన నెంతవాఁడట బిచా - రింపఁగ నీకెంత నే
ర్పేనిం పాప్పశిరఃఉ వ్రక్కలయిత - ప్పెఁదన్పెసీకృత్యము
జ్ఞానంబుం గన నోఁడి చెప్పితి విప శ్చిత్తాప తప్తుండవై 'రామాయణము.'

వడికి

లక్షు—క. భావింప నారకుహర। రీవిశ్రమ మిడఁగఁ జెల్లుఁ గృతులఁ గవీంద్రుల్
ధీవైఖరి విలసిల్లఁగ। భావజదుర్గర్వహరణ పర్వతశరణా. 99

సీ. ప్రతిఘటించు చిగుళ్ళు పైనెత్తి బాఱిన, రీతి మున్న విపీని - మృదుపదములు.
'మనుచరిత్ర'

సీ. 'ఆత్మజుఁ డఖిల చా రింపి పూజించి శే,
ద్వైపాయనుండు నాఁడ ధర్మయుక్తి 'సభాపర్వము.'

శా. తృష్ణాతంతునిబద్ధబుద్ధులగు రాధేయాదులన్న ఛ్ఛిశ్రీ
కృష్ణుం గేవలమర్త్యుఁగాఁ దలంచి మ - ర్దింపంగ నుత్సాహవ
ర్ధిష్ణుం డయ్యె సుయోధనుం డకటధా త్రీనాథయూహింపుమా
రుష్ణీషంబునఁ గట్టవచ్చునె మదవ్యాఘ్రోగ్రశుండాలమున్ 102
'ఆధర్వణభారతము'

సీ. గీ. రాయవేశ్యాభుజంగవీ రప్రతాప
భాసియల్లాడనృపువీర భద్రనృపతి
సర్వసర్వంసహామహా చక్రభరము
పృథుభుజాపీఠమున సంభ - రించుటయును 'భీమఖండము'

చక్కటివడులు.

లక్షు—క. అభినవగతిఁ గృతులం బుపు
బుభులకుఁ జక్కటియనంగ మూయతి చెల్లున్
ఋభువిభునుత చరణాంబుజ
యిభదనుజవిభంగకుశ — లేశ్వరలింగా. 104

సీ. ఉరగవల్లీ గాఢ పరిరంభణంబులఁ,
బోఁకమ్రాఁకులసొంపు - మీఱుపుణ్ణఁగ... 'కాశీఖం'

సీ. గీ. భువనబీజంబు కైవల్య - మోక్షదాయి
యఖిలకల్యాణకారి వి శ్వాద్భుతంబు
పూజకొనియెను మురభిదం బుజభవాది

దేవతాకోటిచేఁ బ్రస్తుతింపఁబడి 10ర 'భీమఖండము'

గీ. పెక్కుమారులు వడివీచి త్రేకొనంగ
వరలివారధిలోపల వైనతేయుఁడు
ముక్తకేశాంబరోజ్వల - భూషుఁడగుచుఁ
బడిరసాతలగతుఁడయ్యెఁ బాముదిక్కు. 'భాస్కరునిరామాయణము'

గీ అగరువేవిలివిరవాది యాకుఁదీగె
మల్లియలుగొజ్జెగలు దాక మొల్లమొగలి
మొదలుగానివియెప్పుడుఁ - బూచికాచి
యుండుతోటలమీనుఖా నుండునిలిపె. 108 'యయాతిచరిత్ర'

క. అనియతనిర్భయమయనడచుచు । మునుదత్సతినిలిపిచనిన - భూజముకడకుం
గొనిపోవనచటనదిలే। ఘనికిఁబునశ్శ్లోకవహ్ని నల్ల మెఱియఁగాన్ 109
'అనంతుని భోజరాజీయము'

క అత్తరివిటనాగరికలు। చిత్తములువసంతకేలి చివురొత్తంగా
మొత్తములుగట్టితిరిగిరి । ముత్తెపుజల్లులకుఁదోడి - బూరటగొమ్మల్
'నాచనసోముని వసంతవిలాసము'

చ. పరిచయుఁగాఁగనేలెనిర పాయచరిత్రునిశాతుఁగావన
స్ఫురదుపవీతిహోత్రునిస - ముజ్జ్వలమేరుసమానగాత్రునిం
బరమపవిత్రునిన్ మునిను పర్వవరస్తుతిపాత్రునిన్మనో
హరఫలశేముషీకబలి తాంబుజమిత్రునివాయుపుత్రునిన్. 'శ్రీరంగపురా'

నసమాస నఞ్సమాసయుతులు

లక్షు — తే. పరవినసమాసనఞ్సమా సములుకృతుల
నచ్చుహల్లులు రెంటికి నగునుచితులు
నాకలోకాధిపప్రణు తాంఘ్రియుగళ
నాగకేయూరసంభృతా నంతభువన

నఞ్సమాసమునకు. హల్లునకు

క. మునువెరతునేయమీరగలు । ననునేసినఁగానియనుఁడు - నాకేశసుతుఁ
ధనురాచార్యుఁడుడెబ్బది। సునిసితబాణంబులేసెఁ జాపము వెగడన్,
'విరాటపర్వము.'

గీ. ఎన్నికఁదురోమకూపంబు లెన్నిగలవు। దివ్యవర్షంబులన్ని మోదించుసాధ్వి
నాకభువనంబునందాత్మ - నాథుఁగూడి। వెరపొకింతయుఁలేకచి చ్చురికెనేని
'కాశీఖండము.'

అచ్చునకు

ఉ ప్రాకటదర్పితైనికల రాయనిలోకనృపాలునాజిలో
దాకువిరోధిసైన్యము దఁబోదవన్ వరియింపవచ్చుచో
నాకసమెల్లఁగ్రిందుపడ నంచితదివ్యవిమానసంచర
న్నాకవిలాసినీచరణ - హంసకుభూరిఝుళంఝుళధ్వనుల్ 11
'గవరాజు'

సీ గీ. రాజసము తేజరిల్లనీ రాజుఁగూడి
యింపుసొంపులు వెలయఁగ్రీడింపవలదె
నాకలోకంబువారల - కైనలేని
యలఘుతరభోగభాగ్యముల్ గలపలంబు 'విజయవిలాసము.'

నాస్తికశబ్దమునకు. హల్లునకు

శా. అనిష్ఠానిధిగేహసీమనమరే యాలించినంజాలు నెం
తేనాగేంద్రదశయానుపుణ్యకథలున్ - దివ్యప్రబంధానుసం
ధానధ్యానము నాస్తికాకబహుతా - నాస్త్యప్తతానాస్త్యపూ
పోనాస్త్యోదనసౌష్ఠవంచకృపయా భోక్తవ్యమన్నాటలుక్ 117
'ఆముక్తమాల్యద.'

అచ్చునకు.

సీ గీ తల్లిదండ్రియు దైవంబుఁ దలఁపగూఁడ
కాడెయతఁడేమిచేసినఁ గనలఁదగునె
నాస్తికాధమయోరియా - న్యాయవృత్తి
నాస్తితత్వంగురోగ్రపరం బనఁగవినవె. 118 'శృంగారషష్ఠము'

నఞ్ సమాసమునకు

హల్లునకు.

ఉ. మొగ్గినవాహనంబులును మోములు దెల్లఁగఁబాయవాజాలుం
డగ్గితొలంగుసైనికుల - నేకులుకష్టపుపాటుచొప్పడన్
బ్రగ్గుపిడెంబులుంగులము మాటికి నెంచియెదిర్చియొంటిపై
బ్రగ్గెడ వారుసైకురుధ రావరుసైన్యమురూపుమాయఁగన్. 'విరాటప'

చ. మలచిపయోజకోశముల మాడ్కి నొనర్చినపద్మరాగపుం
గలశపుబెట్టిడాల్ బొమిడికంబులతోనపరంజియోడువి
ళ్లలనల వైజయంతముజ లంబున గెల్వఁగదంసితంబులై
నిలచినమాడ్కిమాడువుల - నేకములుల్లసిలుంబురంబునన్ 120
'ఆముక్తమాల్యద'

అచ్చునకు.

గీ. ఇవ్విధంబునమఱియును - నేకగతుల
లలితశృంగారచేష్టల లాచిలాచి
చూచుచున్నట్టిప్రమ్లోచఁ గాంచిమునికి
మనసుగుఱగుఱఁ బుఱియెఱుఁగు మ్మనియెనొడలు. 'కవులషష్ఠము'

సీ. చిత్తగింపుమనాగసం సిద్ధమైన । యొకకథ పుణ్యోత్పత్తిహాసము - నూనచరిత
శీతగిరిరాజసంప్రతి స్థితివిశుద్ధి । రత్నలింగేశమహిమవి భ్రాజితంబు
'కాశీఖండము'

ఉ. ఆశ్రితపోషణాభావన - నంగవిలాసమున్న నీషివి
ద్యాశ్రమతత్త్వవి త్త్వమున దానగుణాభిరతిన్ సమస్తవి
ద్యాశ్రమశ్రేష్ఠగుణము హామహిమన్ నహినోప్పుసర్వలో
కాశ్రియుఁడాదిరాజునిభుఁ డత్యకలంకచరిత్రసంపదన్ 'ఆదిపర్వము'

నిత్యసమాసయతులు

లక్ష—క పదమువిభజించిచెప్పఁగఁ
బొదవనిదియౌనసనశబ్ద మునవిగ్రహముం
గదిలింపనదియంభుజగాం
గదనిత్యసమాసమందుఁ దనరగుచార్యల్ 124

గీ. బాదరాయణనారాయణ బాదులునుప
రాయణరసాయనజనార్ద నాదిశబ్ద
ములునువాతాయనపదంబు మొదలుగాఁగ
నలరునిత్యసమాసంబు లగునుసభవ. 125

వ. వీనిమీదవచ్చిన యతులు నిత్యసమాసయతులు. అచ్చు హల్లులు రెంటను వచ్చును.

నారాయణశబ్దమునకు.

ఉ. పాయకపాకశాసనికి - భారతభారరణంబునాటినా
రాయణునట్లుదానునుధ - రామరవంశవిభూషణుండునా
రాయణబట్టువాఙ్మయధు - రంధరుఁడుందనకిష్టుఁడున్సహా
ధ్యాయుఁడునైనవాఁడభిమ తస్థితిఁదోడయినిర్వహింపఁగన్ 'ఆదిపర్వము'

వ. ఈపద్యములో అచ్చుహల్లులు రెంటికిని యున్నది

రసాయనశబ్దమునకు.

సీ మట్టిమాత్రంబెపిల్లల మట్టిపేరు। పేరువలెగాదుశారదా పీఠకంబు

వారిజాతపలపినవీరు వాక్యసరణి। సుసులకునెల్ల కర్ణర - సాయనంబు
'జైమినీభారతము.

అచ్చునకు.

క. రాయంచలగుండె బెదరు। మాయామంత్రిముమిముక్త మానచ్యుతిక
త్యాయతిమయూరకర్ణర। సాయనమనఁ ప్రథమజలధ - రారవమెసఁగెన్.
'ఎఱ్ఱాప్రెగడ హరివంశము.'

జనార్దనశబ్దహల్లునకు

చ నగిరిగిరియే యయున్ విహజ - నార్దనయొన్న్తడుబొంకుపలకఁ-ద
త్పగణితవిక్రమాబల ధైర్యసమగ్రిలమెల్లభంగి గా
లగతిపలంగఁద్రోవగు బలంబగునే యగుగాక నీకు మె
చ్చగనిలఁబాణిబిచ్చెదము పుత్రికఁ-మఁచావునజాత్మనేమియున్.
'ఎఱ్ఱాప్రెగడ అరణ్యపర్వము'

అచ్చునకు

చ. అపుడుపిరించిగూనుఁగ జ - నార్ద నసెయ్యపువాలుగంటిఁ జూ
చిపడతి నీమనోరథముఁ జేకొనుమిప్పుడునీసుత్తునా
నపరిమితప్రమోదభరి తాననయై పసనిచ్చెవేఁబుపుం
దపసికిరత్నభూషణాంబ తానములన్ప్రియునిగ్రహఁ-యఁబుగన్. 130
'పారిజాతాపహరణము'

వాతాయనశబ్దహల్లునకు.

సీ తేరుణులఁబతులువా- తాయనంబులనుల్ల,
మలరవేఁబోకల మలయుపవన .. 'విరాటపర్వము'

అచ్చునకు.

సీ తనయశోవిశదము క్తాసౌధపాళికి,
నంబుదాయనమువా-తాయనముగ... 'వసుచరిత్రము'

లక్ష—గీ స్వాంతవేదండమార్తాండ సాంగములు గ
వాక్షకర్ణాటపదములే కాంతశబ్ద
మరయునాపోశనపదంబు నటు రెరెండు
తెరగులవిరామములకగు త్రిపురమథన. 133

వ విశ్వామిత్రశబ్దము యిటువలెనే నసుగును.

స్వాంతశబ్దహల్లునకు

ఉ. స్వాంతముఖాహంగర్వఘన-సంతమసాంధముఁగాఁగ కొంకయా
వంతయులేకకీచకుఁడ హంకృతిముంగిలి నాగమంటపా

భ్వాంతరసీమఁ జొచ్చి దరి యంజనియారసి సజ్జగాంచి య
త్యంతమదావహంబగుడు నందురయుంబున గేలుసాచెఁగన్ 134

'విరాటపర్వము'

అచ్చునకు

గీ. అధికరోషకషాయిత-స్వాంతుఁడైన । నరుఁ తికివిన్న విరచను నాయవస్థ
హైత్యదోషోదయంబునఁ బరుసనైన । జిహ్వకునుబంచదారయుఁ జేఁదుగాదె.

'నైషధము'

ఉ. సంతతభక్తియుక్తిఁ గొప సాగరయోఁడిన నుండనిమ్ము కై
త్వాంతక పాదపద్మముల యందునొకింతొక నప్పుడే నిజ
స్వాంతము దద్గుణాభిరతిఁ-దైనటుఁ జెప్పఁడు [illegible]
డంతకు ఒద్భటాలిఁ గల నైనను జాడఁడు భూవరోత్తమా 126

'శృంగారనైషధము'

వేదండశబ్దమునకు.

ఉ. పాండునృపాలనందనులు పావనిముఖ్యగఁ జేసియుట్లు భీ
ష్మండుఁ గడంకమైనడచు చోటకిఁ జక్కటిగాఁగ ద్రోచి యొం
డొండ కడంగి సేన తన యుబ్బునకుబ్బఁగ సవ్యసాచి వే
దండముఖాగ్రముల్ తృణవితానముగాఁ గొని నిర్వికారుఁడై.

'భీష్మపర్వము'

అచ్చునకు

మత్తకోకిల దండితాహితవీరసూరి నిధానదానవిధానకో
దండపార్థపరాక్రమప్రియ ధామదిక్పరిపూరితా
ఖండపాండుయశోనిధీపర గండభైరవ వైరి వే
దండతండవిదారిఘోరతరాసిభాసిభుజార్గళా. 'ఆదిపర్వము'

మార్తాండశబ్దమునకు.

మ. ధరణీచక్రము దిర్దిరందిరిగె మార్తాండుండు కుంఠీభవ
త్కిరణుండయ్యె దిశావితానము వడంకెన్ మిన్న దర్చెన్ మహీ
ధరసంతానములొల్లఁగ కదలెను భ్రాంతంబులై యంబుధుల్
పొరలెన్ గట్టులమీఁద బిట్టుపిడుగుల్ మ్రోసెన్ మహోగ్రాకృతిన్

'ఆదిపర్వము'

అచ్చునకు.

సీ. గీ. వలువదుభయంబువారెంత వారలైన
నట్టివారలుమనకగ్గమైనవారు

వారునిరయంబునకుఁగాఁపు వచ్చెద రి
లనుచుబుద్ధిగఁజెప్పెమా-ర్కాండసుతుఁడు 'శృంగారషష్ఠము'

సాంగశబ్దహల్లునకు

సీ సాంగంబులగు చున్న-సకలవేదంబులు, జదివెశశిష్యులో సకలధర్మ .. 141
'ఆదిపర్వము

ఉ హంససమానగామికిని నట్టివినూతనగర్భశుద్ధికిం
బు సవినాదికృత్యములు భూపశిఖామణిచార్యసంసదా
శ్రంసితికర్మకర్మరతి-సాంగము గానొనరింపనన్వయో
త్తంసుఁగు చూరునింగనియె దర్పకునిందిరగన్న కైవడిన్ 'శృంగారషష్ఠము'

అచ్చునకు

ఆ సకలకురుకుమార చాపశిక్షాచార్యుఁ। డాజిమున్సహాంతము-సాంగవేద
వేదినీతిశాస్త్ర విదుఁడు ... . 'విరాటపర్వము'

ఆ సాంగ వేద వేది-యగు పురోహితుఁడెప్డు
నగర మేలుసలయుఁ దగవుఁగృపయు
జకర్తి-టియునుగల్గు సముచిత ప్రవము లు
నరులునరయుఁబనుచు నడివిభుండు 141 'శాంతిపర్వము'

వ సాదరసాంబశబ్దములను నీలాగే డగును

క ఇదిబ్రహ్మర్షిశిష్యునకున్। సదయుండై చెప్పెనతఁడు - సాదరమునసా
రదునకువిజితముచేసిన। మదాత్మకుండేటపరచె మహనీయకృపన్ 145
'శాంతిపర్వము'

క. ఈదృశసుగుణాకల్పన। శాదిమభాగవతహితప మంచితచర్యా
హ్లాదితఫణితల్పునకున్। సాదరజల్పునకుసత్య-సంకల్పునకున్ 'వరాహపురా'

ఆ సాంబుఁబాయుమనుచుఁ-జారుధేష్ణుండేఁగి
వేగవంతుఁదాకి వీఁకతోడ .. 147 'అరణ్యపర్వము

గవాక్షశబ్దహల్లునకు

చ వనితయొక రుమున్గొనిగ-వాక్షతలంబులనింతులుండుటం
గనుఁగొనజోటిలేమినొక కార్యము పేరిటబాలనోర్తువం
చనదొలఁగంగనిల్చిరభ సంబునఁదత్సతిజాలకంబుచే
కొనిహరిఁజూచెనేకేసలు గొట్టుచుబోటులుదానినవ్వఁగన్. 186

అచ్చునకు 'పారిజాతాపహరణము'

చ. అపుడుసమీరచోరుఁడుగ-వాక్షపుగన్న పుగండిదూరియ
త్యపరిమితాతిఖేదపరి తాప్తితకోమలమంచకస్వప

చ్చపలవిలోచనావదన సౌరభవిత్తముదోఁచుబల్కి నీ
కొలినముచేరవెంటఁగుఱు వెళ్ళమదాళిభటప్రతాపమౌళీ. 187

'కట్టవరపు చిట్టిరాజు ద్వాదశ రాజచరిత్ర,

కర్ణాటశబ్దములకు

మ. ఘనమంబద్దినచీరకొంగువాలయం గ్రొవ్వాడ్లపాలిండ్లపై
విరిసరంబులువ్రేలఁ బాఁగవేణికయువట్టూ శేఖరంబుపైరాయఁగా
ఘనసౌవర్ణకుకంకణాత్రిసుగతి సొంపొందఁగుంపొన్నిన
వ్వసివాశ్వాక ... కర్ణాటాంగనంగటరే 188

'శ్రీనాథుని వీధినాటకము'

లాటము

శా. లాటీచంగనచక్రచోళమహిళా ... కర్ణాటికా
ఘోటీకేళికళాసరస్వతి ... పురీమల్లికా
వాటీమంజరి గౌడ వామనయనా ... శిరోమణి శ్రియై
పాటింపంగను నీ ... గుణశ్రీసాహిణీ.

'భాస్కరరామాయణము'

శా. నాటీఘోటకరత్నఘట్టనమిళ ద్గీష్మక క్ష్మాణఘం
టాటంకారవిలుంఠ ... హేమక్షోణిభృ
త్కోటీఘాతకరత్నకీర్తిరమణీ ... వీరఘాటక
ర్ణాటాంధ్రాధిపసాంబరాయనితెనుంగానీవు బహ్మీయువా॥

"శ్రీనాథునిహరవిలాసము"

ఏకాంతశబ్దములు

క. కామభోగమ్ములకును నేకాంతగృహము
పాలిచి పాలిచియుంధర్మార్థములకునిధియై
యోప్పుదంబు సవర్గత్రయానిరుద్ధ
లైనఁజనుటం తెయఁ నునొప్పునప్పురంబు॥ "ఆదిపర్వము" 158

సీ. ఊర్ధ్వలాంగూలమత్యున్నతధ్వజలీలఁ
గ్రాలుచుండంగ నేకాంతరేఖ

విదనున్నిధర్మనిర్మలుహనుమంతుఁ "అరణ్యపర్వము."

శా. కాంతల్పుక్తిమతీదీనగేంద్రభవముక్తారత్నరాజిం దదే
కాంతస్వచ్ఛశరీరయుంక్తిననగజాకల్యాణవేళాప్రసు
క్రాంతుల్ నిలచిరిగాకకానియెడలోకశ్లాఘ్యసౌభాగ్యవ
త్కాంతాలోకమణీమణీశతముచేగైసేయఁగాముగ్ధలే॥ "వసుచరిత్ర"

అచ్చు

ఉ॥ ఎంతయువృద్ధులైతమకు నీవొకరుండవె తేపగాఁగన
త్యంతముదంబునన్ బ్రతుకు తల్లిని దండ్రిని నుజ్జగించిని
శ్చింతుఁడవై సదాధ్యయనశీలత వారియనుజ్ఞ లేక యే
కాంతము యిమ్ములన్వెడలి-తక్కటి నీవు గరంబు క్రూరతన్ ఆరణ్యము

ఉ. ఇంత లంకనమ్ములుండ దొరు వెవ్వరివేడెదు భూసురేంద్ర యే
కాంతమునందునున్న జవ-రాండ్రనెపంబిడి పల్కరించ లా
గింతియకాక .. .. మనుచరిత్ర

ఉ అంతట పారిజాతకుసుమాగతనూతనదివ్యవాసనల్
వింతలు సేయఁదావి యిటివిస్మయమంచు మునుంగు ద్రోచి యే
కాంతగృహంబునల్లడల-నారసి.

''పారిజాతాపహరణము.

ఆపోశనశబ్దమునకు

సీ గీ ఎసఁగ బాత్రికనోగిరంబిడక నూనె
యతిరయంబునఁ బరిషేచమాచరించుఁ
దత్తరమున నాపోశన-మెత్తబోయి
భూసురుడెత్తను త్తరా-పోశనంబు. ''కవులషష్టము''

గీ పోసిరాయెల్లవారికా-పోశనంబు
నారగింపుఁడు రెండు మీకమృతమస్తు
ప్రొద్దువోయిందిసుండ నిబుజ్జగించి
మొక్కి-నంజలియెత్తియమ్ముదుకపడతి ; ''భీమఖండము.

వ. అచ్చువకుసులభము

విశ్వామిత్రశబ్దమునకు

మ హరకోదండవిఖండనుండు జనక క్ష్మాధీశుజామాతభా
స్కరవంశాగ్రణిజానకీప్రియుఁడువి-శ్వామిత్రయాగాహితా
సురసంహారి ... ... 'భాస్కరరామాయణము'

ద్విపద చనిమహా తేజువి-శ్వామిత్రుఁగనిన
గనుగొనిపలికెనా గాధినందనుడు 'రంగనాథ రామాయణము'

సీ. సన్మునీశ్వరుఁడువి-శ్వామిత్రుఁడతిఘోర,
తపము సేయంగద త్తపము పేర్మి. 'ఆదిపర్వము'

సీ. క్ష్మాచక్రమెల్లవి-శ్వామిత్రమునిశిఖా, మణికినర్పించిన మంచిదాత
'హరిశ్చంద్రోపాఖ్యానము'

ద్విపద అనిచెప్పివీడ్కొల్పన చొప్పటువాని
జననాథుడరుగవి-శ్వామిత్రుడెరిగి 'హరిశ్చంద్రకథ'

అచ్చు

ద్విపద ఎక్కడగురుడని యెరుగనినీకు
నెక్కరగురుడువి-శ్వామిత్రుడయ్యె. 'రంగనాథరామాయణము'

వ. మరియును

ద్విపద. అవధారుదేవవి-శ్వామిత్రమౌని
తివిరివాకిట నేగు దెంచియున్నాడు 'రంగనాథరామాయణము'

మ. తనసామ్రాజ్యముబాసినంగులవధూతత్సంబువర్జించినం
దనయుండీల్గినహీనకృత్యములచే తక్కదుర్దశల్బొందినన్
వనటంగుందినసూనృతవ్రతుడుమనో వాక్కాయకర్మంబులన్
దనృతంబాడినప్రతిజ్ఞవిశ్వామిత్రచిత్రంబుగన్ 168

'హరిశ్చంద్రోపాఖ్యానము'

ద్విపద పటురయంబునఁగూడ బరచియారాజు
నటుచనీకవి-శ్వామిత్రుడనియె 'హరిశ్చంద్రకథ'

లక్ష—క అక్షౌహిణియనఁగామరి
యక్షోహిణియనఁగగృతుల నౌత్వోత్వంబుల్
లాక్షణికులుయతులిడుదురు
దక్షాధ్వరభంగపాణి తలసారంగా

అక్షౌహిణి

సీ సందడింపుచుదశా-క్షౌహిణీసైన్యంబు,
లనిశంబుగోలగోల మనుచునుండ 'జైమినీభారతము'

అక్షౌహిణి

శ బాహుబలగర్వభీముఁడు। సాహసరసికాత్ముడైన సాత్యకియుమహోగ్రాగ్రావభూమిసహస్ర క్షోహిణులట్లగుటమీరు-చూడరెయెందున్ 181

'ఉద్యోగపర్వము'

లక్ష—క జ్ఞాకునకారమువిరమణ
మైకొందరికృతులయందు నలరుచునుండున్
లోకావనవిలసత్ప్ర
జ్ఞాకౌశలనిఖిలదివిజ-నాయకశర్వా

ఉదా—

... మలనలుగరంబడసె నూరిజననుతసత్ప్రభాతీ

జ్ఞానులపద్మగర్భపద సంబులు ... వారిలోన్. 183
'పావులూరిమల్లనగణితము.'

క. జ్ఞానమునకుఁబండగాలున । కైనను నాకొన్ననిశగ సగానన్న ముదు
ర్జ్ఞానసుఁడై పెట్టకయు । జ్ఞానంబుఁగడపెనేని నరకమునబడున్. 184
'రుక్మాంగదచరిత్రము.'

ఇకశబ్దపకరణంబింక శబ్దప్రకరణం బెరిగించెద

శబ్దప్రకరణము.



లక్ష —క పూ పు పువు పువ్వపూయన । మావిశిమామిశియనంగ మావియనంగా
దౌవుదవు, దవ్వదౌయన । గా పెలయుంగృతులయందుగౌరీరమణా.
ఉదా—

పూవు

శా ఆవామంత్రిమనోహ శాకృత ... పూవటన్
లావణ్యాధికనిచ్చలంబుమెఱుగొ ... దిర
జ్యావల్లీ ... త్తి జావిపే
'పూవుం' మా పులజోదుపుష్పకొనియెం బుద్రిదేశుకోదండమున్. 2
'నైషధము.'

పువు

క. శ్రవణావతంసమయ్యెను । ఘనశాయత నేత్రగుణము ధరణీపతికిన్
శ్రవణావతంసమయ్యెను । 'పువు' వింటిగుణంబునపుడు పుష్పాస్త్రునకున్.

పువ్వ.

క. ఇవ్విధమునదానముగొని । చివ్వలయోగిరపుఁడపని చెట్టెనఁగూడం
'బువ్వల' సరులంజుట్టిన । యవ్విభుని చెరంగువిడిచి యల్లనవగుచున్. 4
'పారిజాతాపహరణము'

పూ.

సీ. పసపుగొమ్ములతోడి-కుసుమపూవన్నెయ
నిద్దంపుజుట్టంబు సెరికొగట్టి 5 'కాశీఖండము'

మామిడి.

ఉ 'మామిడి' బ్రోకకిఁదనిగ మతితయార్థసమృద్ధిఁబార్వతీ
దేవికుచంబులంబదను దీర్ఘనికస్తుకిముదిరికాజగ

జీవనకారణంబయి శ్రీనిధికిం బ్రియకోశ్వరుండునై
దేవనసెట్టినందనుని తిప్పయగృతార్థునిజేయుఁగావుతన్! 6

'శ్రీనాథునిహరవిలాసము'

మామిడి

సీ. మిసిమిగల పెసలు 'మామిడి' తాండ్ర పెసరకాయ,
అల్లంబుతమలపు టూరుకట్లు 'రుక్మాంగదచరిత్రము'

మావి

చ. ఒకయెడ 'మావి' క్రిందమరఁ డోయునఁగాఁ దూఁడుం జెనయ్యోడన్

'విజయవిలాసము'

దావు.

ఉ. నావుఁడువాయునందనుఁడు నందనపొమ్ము చమూవధూటినీ
కైవశమైన లెస్సయటు గాకనిసుందలమీఁద రోసెనిదా
'దావున' నిల్చి మధ్యనగ దాహతిజేపరుడఁటు 'జైమినీభారతము'

దవుదవ్వు

క. శివనిందసేయుపాతకు! 'దవుదవ్వుల'ఁ జూచితోలఁగఁ దగు శైవులకున్
శివనిందాపరుపలుకులు! చెవియొగ్గి వినంగఁదగదు శివభక్తులకున్ 10

'శ్రీకాశీఖండము'

ఉ. సందడిఁయధ్వరక్రియక సంగతిమేసిబలంబుతోడఁ జన్
గ్రందడిరేయల మేనతగ కార్ముకహస్తుఁడనైకడంగిమీ
మాంగధరనిల్పెదన్ గతువు మట్టికయుండఁ బ్రచండ దైత్యరా
జించెగ 'దవ్వుదొల్ల' వెస్ [illegible] ంచెదమీకువోదమున్ 11

'ఎఱ్ఱాప్రగడరామాయణము'

లక్ష—క. శేళాకూళి—

శేళాకుళిశేళకుళియుఁ గీర్తింప శేళా
శోళియునఁదగుదీర్ఘిక
సాళీకభవాదిదివిజనాయకభర్గా. 12

శేళాకూళి

మ. బలుకప్రంపుటనంటికప్పురపుది ప్పళ్లయుం బొంగుజా
ల్లలగోజ్జంగులనీరుసజ్జికవు 'శేళాకూళికిన్' డిగ్గి. 'వసుచరిత్రము.

శేళాకుళి

సీ. 'శేళాకుళిఁల' లోని కెందమ్మితూఁడులు వింతగానజానెక్కి రింతసమర

'భైరవుని శ్రీరంగమహాత్మ్యము.'

సీ సారమైహిమజలా శ్రీకరమైపూదేనె నెరయు 'గేళాకుళుల్' నింపవలదు.
'వసుచరిత్రము'

కేళకుళులు

గీ అంబుధులు 'కేళకుళులు' కు లాదలములు
మేడలాచక్రగిరిచుట్టు గోడగాఁగ
నవనిఁబాలించె శుద్ధాంత భవనమట్లు
కీర్తిఁజాలక్ష్మికళత్రుఁడా క్షితిపరుండు 16 'కవికర్ణరసాయనము'

కేళకూళి

సీ కుమ్మ సేశ్వరు 'కేళకూళి' నుద్భవమయిన,
మణికర్ణికనొసఁగు మజ్జనము 'కాశీఖండము

లక్ష—క. మోసలయును మొగసాలను
మోసాలయునంగ గావ్య ములబలుకఁదగున్
వ సిగదలసావిడికిన్
వాసవముఖనిఖిలదివిజ వంద్యమహేశా 18

ఉదా— మోసల.

చ మద్దుమరందికుట్టిహరి 'మోసల' గార్యభగంబుదీర్పగా
గద్దియమీదను డిత్రిజ గంబులు నేల్పు నంగమెల్లనే 'నైషధము'

మొగసాల

సీ 'మొగసాల' నుజ్వారు జగతీసురోత్తములు,
గాగ్రిసార్థలకుచుఁబె కర్ణెంద్రదిగ్గజుల్లు 'కాశీఖండము'

మోసాల

సీ. ... లాగుప్పనగరి 'మో సాల' వెదకి 21

లక్ష—క వాలెము కృతులంజెల్లును। వేళము వై ళిరిబనంగ వేఁడియేఁడీ
మీలనమీనులనంగా! జాలంధరమ లనిశాట సంహారణశివా 22

వేళము

ఉ. వేగిసినవేగిటునంబడకి 'వేళమ' దాటెపిరిందికంటెబా
హాసముదాయమధ్యమున కరటితనూభవునిందగుల్పడన్. 23
'రామాభ్యుదయము,'

వైళము

ఉ. అంగముతోడఁగట్టిమిక యజ్ఞవిఘాతకచోరు నెందువో
వంగలవాఁడవింకనిటు 'వైళమ' తాపసవేషధారివై ... 24
'ఎఱ్ఱాప్రగడ రామాయణము'

వేడీ

క. ఓడితిమెయియే మురణమున। గ్రీడికిఁ గడిందిరాక గెలుపేయతడున్
'వేడీ' డాగెనొ కోమా। తోడిబవరమిట్లు దానఁ దొలఁగంజనునే॥
"ద్రోణపర్వము"

శా యీక్షోణిక్ నినుఁ బోలు సత్కవులు వేఱీ నేటికాలంబునన్॥ "కాశీ"

మీలు

సీ మగ మీల నఁగజాలు-తెగగీలు "నువాలు"
కనుఁగవకొక వింత కాంతి యొసగె ...
'పారిజాతాపహరణము'

మీనలు

చ కొలఁకులు చేగవచ్చియను కూలతటంబుల నిల్చి ముగ్గల
య్యలికుల వేణులయ్యెడని జాతయు వప్రతిబింబశోభగాఁ
దలపుచునుల్ల ముల్వొదలఁ దప్పక చూడఁ దొడంగి రందులో
జలజములన్ మృణాలముల జక్కయుగంబుల గండు 'మీనులన్'
'కవికర్ణరసాయనము.'

లక్ష—క కొమయనఁగ గొమ్మయనఁగా
బొమయన బొమ్మయనమరియు బొరపరయనఁగా
వ్యాముల ప్రయోగింపఁదగుఁ
గుముదహితార్యమరథాంగ కుక్కుటలింగా 29

కొమ

సీ. ఎల్లెడఁ జదలేటి యిసుము చేనచ్చర 'కొమ' లిసు వెన్నెల కప్పులనగ.. 30
'పారిజాతాపహరణము.'

క కమలములనుజ్జగించుం। గుముదంబుల బుజ్జగించు 'కొమ' చూపులు పు
న్నమచందమామ వెన్నెల। కొమరంతయు బుడికిబుచ్చి కొనఁజాలు సుమీ,
'విజయవిలాసము'

వ. కొమ్మ సులభము

బొమ

సీ. జగములొక్కమ్మడి సాధింప నెత్తిన రతిమన్మథుల వింటిసులతివ 'బొమలు'
'నైషధము.'

బొమ్మ

చ బలబల వేగరేపకడ బంకజదీర్ఘిక దీర్ఘనూడనె
చ్చెలులును దాను నిడుముఖ శేషవిభూషణుఁ బూజసేయుని

చ్చలు దెలిగన్నులున్ మొలక చన్నులు ... మీదవాలిలుకుం
తలములు జూచి పౌరులు మనంబున నువ్విళులూరుచుండగన్. కాశీఖండము'

పర

సీ. బొమలు కన్నులమీద బొదలివాలకమున్న,
'పర' నేత్రములకడ్డ పడకమున్న. . కాశీఖండము'

వ, సంపెంగ

లక్షు— సంపెసంగగృహుల సంపంగి సంపెంగ
సంపెగ ...
కొమరు ... గొజ్జె గగొజ్జంగి
గొజ్జెంగయునంగ ... 35

సంపంగి

ఆ. నాతిచన్నులు వేడుక ...
నధిపువా తెరతెల్లనా కందుకొనుచు
పసిడిగిన్నెయలోని 'సంపంగి' నూనె
వనితదలయంటెప్రాణవల్లభు 'ఉత్తరభాగవతము'

సంపెంగ

ఉ. కంపనశీలమైనసరు గాసియాడగ ...
త్రింపలలాటరేఖ ... సచ్చమల్
తుంపెపలాడ ... ధ్వని తాళగతిం జెలంగంగా
'సంపెంగ' నూనెయంటెనొక చంద్రనిభాననకంసవైరికిన్ 'పారిజాతాపహ'

గొజ్జంగ

గీ. బహుళకస్తూరికామేఘపటలమునకు శీకరాసారమయ్యె 'గొజ్జెంగనీరు
వలుదపడగండశైలమ్ముల వర్షమునకు
కామినులు చల్లుకర్పూరఖండవితతి 'భీమఖండము'

గొజ్జంగి

గీ. దేవకియొసంగ గావసుదేవుడపుడు
చంద్రకాంతపుగిండి 'గొజ్జంగి' నీట
పసిడిపళ్ళెంబులోపదాబ్జములు గడిగి
తనదు మేనల్లునికికన్య ధారబోసె 'విజయవిలాసము

గొజ్జెగ

ఉ. 'గొజ్జెగ' నీరుచల్లెనొక కోమలియొక్క లతాంగిదిప్పెలా
మజ్జకతాలవృంతమొకమానిని... ... 'నైషధము'

సీ. మఱియు [illegible]దరతజం ఖలపలత్వగ్రస్తత,
శ్రీమించుజైవుల 'గొజ్జెగలు' మెరయు... 'ఆముక్తమాల్యద'

లక్ష— ఉ. [illegible] ఎయ్యునుబోర నీల్గుటయిలుగుట
నెగయుటయునుమింటి కెగయుటయును
నంటివంటనాగ నమ్మికనమ్మిక
బదుకుబతుకనంగ బరగుశర్వ 42

కూల్గుట

గీ. ఎడమ కిందుగఁ గాశిలో 'నీల్గి' నట్టి। మశకశిశువునకోంకార మంత్ర రాజ
మభవుఁ డుపదేశ మొసరింప నరకోటి। సిగ్గువడుచుండుదమవృథా జీవనములకు
'కాశీఖండము'

నీల్గుట

క. వడి పుష్కరసీనలకోతా। నిడుచ గొనయము నెబెనఁచి 'నీల్గి' బలంబే
ర్పడ విల్లువంచనోపక। యుడిగిరి నృపసుతులు గొందఱయ్యనలజ్జన్ 44
'ఆదిపర్వము'

ఇలుకుట

క. బలవిక్రమఘనులగు దొర। 'లిలి'య మాసేన మేదినీశ్వరు వినక
న్నులు చెడినట్లున్నదియో। కొలదంబోరి గొనుటనరునకున్ సుకరమగున్. 45
'శల్యపర్వము'

నెగయుట

గీ. క్రాదవేయుఁ భూమియుఁ గ్రాగ్గినంగ। నురగలోకంబు వెడలిత త్వరితఘనీట
'నెగసి' తో డన గ్రుంకుచు ర్నెలవలేక। తత్తటీబద్ధగారుత్మతములకలిమి.
'ఆముక్తమాల్యద'

ఆ. కర్మబంధనములు గ్రక్కున బాయుచు। పుణ్యగతికి 'నెగయు' పురుషునట్లు
బంధనంబు లెల్ల బాయుచు భీముండు। నీటిలోననుండి 'నెగయు' వెంచె
'ఆదిపర్వము'

క. నెరకలు విచ్చుచు దుండము। దెరచుచు వేగఁ డరిసాగసి తెల్లి వివశుఁడై
యరచిన నోడకుమని హరి। నెరిచక్రాగ్రదోచియెత్తె 'నెగయఁగ' కృపతోన్.
'ఉద్యోగపర్వము'

నంటు

క. ఇంటికి జనుటయు మానెన్। 'నంటొనరింపంగ' జాగె నాగరికలతో
కుంటెనకాడులఁ గూడెన్। గొంటరియై యతఁడ సాధు గోష్ఠీపరతన్ 49
'కవుల...'

సీ. తోలువోలతకృష్ణవర్త్మకుగళయొసంగి । 'యంబ'గావించు తెల్లననాథయువతి
జనతనూదాహ సాహిత్య్య మునకుఁగాక । కానవావారినెవ్వారి గమలవైరి 50
'వసుచరిత్ర'

నమ్మిక

క తగుమాటలాడికేయుం। డగునని కైకొనుమనెయెన్న డైనను గొడుకుల్
మగటిమిగలవనియెపు 'నమ్మికఁ' జూచుచుచుండు విషము మ్రింగినయేనిన్.
'ఉద్యోగపర్వము'

క. మృగడింభ నన్ను సైఁచు నె। తెగవిడుచుఁ జంపుగాక తెల్లమమది 'న
మ్మిక' బుద్ధి నెయిది చెప్పిన। మొగమోటన మనవు మండి మాపితిజపలా 52
'ఎఱ్ఱాప్రగడ హరివంశము'

బదుకు.

గి మునులు నజుఁడు మున్నగు మహా మూర్తివిష్ణు
నుదునుదేశంబు సొత్తురు 'బదుకు' గోరి ... 'హరివంశము' 53
సీ. వదనచంద్రుని జొచ్చి 'బదికెను' చీకట్లు,
గతినవశ్మశ్రుశ్రీరేఖ యనంగ. ... 54
'కవికర్ణరసాయనము'

బతుకు.

చ. రతిన్ భారతిన్ వినోదకథలన్ ప్రాగల్భ్యములాప్రపిత
తత్ప్రతులంగూరిచి మాటవాసిగను పెద్దల్గార మీవారలా
చతురత్వంబిటు సేడుగానఁబడ నీచంద్రాననంగూర్చినం
'బతికింపంగదె' ముద్దుకీరమసుధా బంధూభవద్గీరమా 55 'విజయవిలాసం'

బతు— క అలకములలకలనంగా
పులకలుపులకములలంగ బొసగగృతులన్
బలుకనగుసుకవివరులకు
జలజాతభవార్చితాంఘ్రి జలజమహేశా 56

అలకములు

రమకుటరత్నకిరణ। స్ఫురణప్రతిఘట్టనమున భుగ్నాగ్రములై
మరలుతనుద్యుతులనుమతి। నెరపెనుపర్వ్యాలకువిభుని 'నిటలాలకముల్' 57
'కవికర్ణరసాయనము'

నిటలాలకము' లంటి నివురుజూఁడ్రుయుమ్మని,
ముఖసరోజమునకు మునరుదేంట్లు... 58
'పోతరాజు అష్టమస్కం'

అలకలు

ఉ. కామినులన్న గాత్మజకుఁ గల్పకభూరుహదత్త మతీ
క్షామముఁగట్టనిచ్చు 'యలకల్' డుల్లాస్యవిలాస ఘటించి 'వసుచరిత్ర'
సీ. వదనంబు తామరభావ సఁజేసివేగఁగ,
నుగుణ 'పులకలఁ' బొదవమడఁగ . 60
'కిరాతపర్వము'

పులకలు

సీ. తనువుపైఁదీగెసు తావలఁబుగఁజేసి,
'పులకల' జిత్తము నెలవెఱి గి. . 'ఉత్తరరామాయణము'
గీ. తనువు 'పులకల' పోఁపుగ మనముగాఢ
సంభృతానందముగ శరాచార్యసుతుఁడు
వితతసంభ్రమఁడైవేరె వెడలివాగి
మొక్కి లేచి ఫాలమ్మున మోడ్చెఁగేలు 'సౌప్తికపర్వము'

పులకములు

ఉ. చిప్పిలు చెక్కుపై చెమట చిత్తములన్ గరపల్లవంబునం
గప్పుచుఁ జన్నుగేల్వ 'పులకంబుల' పయ్యెదనొత్తియారగాఁ
ద్రిప్పిన మోము వంచి జగతీపతిచిత్తము పొంగ దృష్టిచేఁ
దప్పకఁ జూచి రాజసుత దానుఁ జిత్రరుపయ్యెఁ ద్రికిన్ 63
'కవికర్ణరసాయనము'

లక్ష—క. చోటుచోటనఁబొగపపరయొ
క్కొటి యొక్కటి పొలఁతిపాల్తి గణుతింపఁగ జె
న్నొటి జెనఁటి యనఁగనొప్పుఁ
గుటిలాహితమదవిభఁగ కుక్కుటలింగా 64

చోటు.

క. కటకట నేసినపెన్నా! త్రుటజా త్రిలియున్న మామ తోడంగోడుకే
చ్చటఁబడియున్నాడో య
'చ్చోటుఁ' జూపెడువారు లేరె చూచెదవానిన్. 'ద్రోణపర్వము'
మ. స్ఫుటభూయోహ్యతిశంక వార్ధినివసి శుల్మ మున్నుచేర్పందటి
చ్చటు తార్వంబుగ గారుకొంచు ఘనపై క్ష్మాలీలవర్షింప న
'చ్చటునం' దోచిగ్రసింపఁబోలు కలశీ సూనుండ్వు గాకున్న 'నా
కొకట' తారాగ్రహభాస్కరేందుమణిశు త్తుల్ వ్యక్తమైతోచునే. 66
'ఆముక్తమాల్యద'

వ. ఇందుఁ జోటనిన్ని యొక్కటనిన్ని రెంటికి లక్ష్యములున్నవి.

చోట

పాద

సీ. సుతతపస్స్వాధ్యాయ రతులకుఁ గర్తవ్య,
'మచ్చోటు' నాకేల యనుచుఁ దపరుణు
పురిగుంభిగైకొను 'పాదమన్న' మునిజాని. . 'అనుశాసనికము'
క. రదనిఁగొనుమ 'చ్చోటుం' | 'బొడ' ప్రాజాపత్యలోక మునకవపుడు నా
కదియోలయశ్వమేధుల। పదమనియెంబతితపస్వి పతియాతనితోన్ 69

వడవ సులభము

ఒక్కొటి

గీ. కకౌను కులిమ్మలుదొడ్డపడ గడఁగిశతుర్
కోటిగెల్చెవినంటి 'యొ క్కొ యఁడుఁ' దక్కి
కుండనీలిమ్ముకుత్తల నూచమట్టి
కొనియె నేవిధి యేగతి నొనరజెప్పుము 70 'శల్యపర్వము'
క. పాండవులవలనఁగీడొ। క్కొండును' లేదధిపనీదు కొడుకు ధరణీ
మండలమంతియుబ్రమింగిరి। పాండునృపతిభాగమునకుఁ బాపిరివారిన్ 71
'స్త్రీపర్వము.'

మ. అనుమానంబదియేల నీమది మదీయస్ఫార బాహాబలం
బు నిరూపింపఁదలంచితేనివిను మే పుంజేపముంజూపఁ గృ
ష్ణుని తోడ్పాటునఁబేర్చి యేగడఁగినం జూర్ణంబుఁగావింతు 'నొ
క్కొ' ని మేషంబున దేవదానవులతోఁ గూడంద్రిలోకంబులున్ 72
పోల్తి 'ఉద్యోగపర్వము'
చ. చెలువుగ నాళనాబ్జముల చేరువఁగూఁతలభంగమాలికల్
మెలఁగ వళీతరంగముల మీఁద ఘనస్తనచక్రయుగ్మకం
బులువిలసిల్లఁ గూర్కొని 'పోల్తులు' పద్మినివారిపొంత పొం
పొలయఁగ వేడ్కమైనరిగి రొండొకపద్మినిఁబోలి లీలతోన్. 73
'ఉత్తరరామాయణము.'

చ. తడయక కౌరవానుజుఁడు దానిపిరుందనపారియింకనె
క్కడికరుగంగవచ్చుఁజులు కంజను దెమ్మిటసౌబలుండుని
న్నొడిచెదురోదరంబునగు రూద్వ్యహునర్థమవైతినిన్నునం
బుడమియుఁదమ్ముగోల్పడిరి 'పాల్తి' భవత్పతులైనపాండవుల్. 74
'సభాపర్వము.'

చెన్నటి

ఉ. శౌరిఁ దప్పఁగానవిపలుకు పోలఁగు కాదనరాదుగానివా
వీడని తాపవేదనల వేఁగెఁ బ 'చెన్నట' మేనఁ బ్రాణముల్
గూఁచసిఁ నోర్వవిది [illegible] వదోలవిరిదియుం
గరిడయుం నా కుమారు [illegible] చూతెము గెతముఁ జెలీ 75

'కేయికన్నరసాయనము.'

క. నిమఁ దావిడువ భావం బు నుప్పచరిత్రాప్రైతి ము క్తాల తెగ
వనితాయు [illegible] 'చెన్నటి' మాపుల్ 76

'శాంతిపర్వము'

లక్షణ—క [illegible] దప్పిడప్పి
[illegible] బరగునీక 77

క. [illegible] పెల్లము [illegible]
యోగము [illegible] నిద్ద
[illegible] గాదు
[illegible] గలవెన్నఁ గృతుంగా [illegible] 78

దక్కు

మ. త్రిలోకిం దెపము ర్తులు [illegible] ప్రగు లు ధీచిత్తులు వారిపెం
సిహాఅంగని [illegible] వేధం [illegible] వాయుసుతుండు గాం
డీవియుఁ భుజవి [illegible] టీకృతుల్ వివిధాస్త్రవి
ద్యావిశేషులు వైరివీరుల 'దక్కనిత్తురె' పోరులన్ 79

'అరణ్యపర్వము.'

ఉ. ఎక్కటివాఁ డెఱుఁగుదునికి నేమిటదక్కు వ ఫల్గునుండు వాఁ
డొక్కఁడె యయ్యెనే జగము లొక్కటమిఁగఁగఁజాలుఁ గేశవుం
డెక్కడనవాఁడు వానినొగ నేలబలంబని యెంత జెప్పినన్
'దక్కడు' రాజ్యలోభము మదంబున నాకొడుకేమి సేయుదున్ 80

'ద్రోణపర్వము'

దక్కు.

ఉ. 'దక్కెను' రాజ్యమంచు నక టా యిట సోదరరాజ్యభాగమీ
వెక్కటి మ్రింగఁజూచెదివి యేటికిదక్కును మానలోలతం
గ్రిక్కున నామిషంబుచవి గాలముమ్రింగినచాడ్పు సువ్వె యి
ట్లుక్కివువైన నీకొడుకు నల్లమునందిటు లోరయుండినన్ 81

'ఉద్యోగపర్వము'

ఉ. అక్కటమందభాగ్యవతు నట్టితనూభవత్ను మేటికిన్
'డక్క' విధాతనిర్దయుఁడొ డంబడునేకడు మేలివస్తువుల్
పెక్కడిసఁబులున్కనరి బృందమువిల్పినవోటుబంటనై
యక్కడికేలపోయితి నహాగుణభూషణ గోలుపోయితిన్.

'ఉద్యోగపర్వము'

దబ్బర

ఉ. గాళికులాభ్రరీభటశిఖామణులెక్కడయుక్కుతునట్ల లా
భీలపరాశనల్ విదిమి పెట్టినబంటులు వైరికల్లజే
తాఁగనవచ్చిడగ్గరిన 'దబ్బర' గాదొకదెబ్బదియ్యఁగాఁ
జాలరెపెప్పమఱి సాధనమేలుమసాహసంబులన్. 'విజయవిలాస'

డబ్బర

గీ. తల్లిబడకొల్దిచెట్టంచు నుల్లసంబు
లాడుదరుగన్న గూర్చిని న్నహరహంబు
దుర్నయంబెల్ల నామీఁద దోసిజనులు
'డబ్బరలు' వలుకవారిక డ్డంబుఁగలదె 'కాశీఖండము'

దాయుట

ఆ. వలనుచూడకొంగ వగవక యెప్పటి
యట్లుగుమాచుచున్న నలిగి బకుఁడు
వీనిబాసఁజూడ వేఱుచుదాసిన
తరువువెరికకొంచు 'దాయ' వచ్చె. 'ఆదిపర్వము'

డాయు

చ. అనియని యుగ్గడించు ధృతి యల్లలనాడఁగఁ దల్లడిల్లు పై
కొనఁ దలయోరగించు మదిఁ గోర్కులు పేర్చిన నప్పళించు నె
ట్టనతగవచ్చుటన్ జనులు 'డాయగ' రాబరికించి బుద్ధిమా
లినవెసనెంతయుం గళవళించుమనోజవికారమగ్నుఁడై. 'విరాట'

డప్పి

సీ. అభవుఁడీరీతిఁదాండవం బాడిడప్పి
'డప్పి' గొని యారగింప కాం డంబువెదకి
కానఁడయ్యోనుసప్తలోకంబులందుఁ,
దియ్యనై జిహ్వకింపైన తేటనీరు 82 'కాశీఖండము.

ఉ. 'డప్పిఁ' జనించె నంగుళిపుటంబులు పొక్కఁదొడంగె గోళ్లనుం
జిప్పిలఁజొచ్చె నెత్తురులు... 'విరాటపర్వము.

డిగ

క. జగములనెల్లను గ్రమించెడు। జగదంతరమౌళి వామ చరణంబిడిచె
ల్లగురోగ జరాభరముల। 'దిగవిడువం' జెల్లెనీకు త్రిభువనదీపా 89
'ఆరణ్యపర్వము'

డిగ.

చ. 'డిగకుండు' వాహనంబులు క డింది మగంటిమి గోలుపోవ మీ
రుగడక డక్కి పెట్టకుండు రూపర సాయుధముల్... 'ద్రోణపర్వము'

దాగి

క వేమారుగ్రుచ్చిగ్రుచ్చిపు। డేమోయడి గెదవునీకొ కించుక మనసా
భూమిశుమీఁద గలదో। తామరసదళాక్షి నాకు 'దాచక' చెప్పుమా 91
'విజయవిలాసము.'

డాగు

సీ. జననియూరు ప్రదేశంబుననతినిగూ,
ఢంబుగా నార్వ్వందు 'డాగుఁ యును' 'విరాటపర్వము'

క. పవనుజు డొక్క డెపెరపొం
డవులును సాత్యకియు హరియు 'డాతురే'యుగా
హావమునఁ బ్రాణములావును
నవి జేయులు వారిఁ దొడర నగు నేతనకున్ 'ద్రోణపర్వము'

డాపల.

సీ. 'డాకాలి' గండపెం డారంబు దాపున,
బొమ్మలై వైరిభూభుజులు వ్రేల... 'కాశీఖండము

వ. దొప్ప డొప్ప అనియునుగదు

గీ. కోరమీసలుమిడుగుర్లు కురుచపాడవు
'డొప్ప' చెవులును గొగ్గిపం డులును గలిగి... '్నైషధము'

లక్షు—క అక్షుతలక్షుతములనన్
లక్షింపఁగ లాజలనఁగ లాజములనఁగా
నీక్షితిఁ గృతులం జెల్లును
శిక్షితరిపు దానవే శళీగ్రీరీశా. 97

అక్షుతలు.

ద్విపద. బంధురదక్షిణ ప్రవరవేదికకు
గంధ 'పుష్పాక్షుతల్' కరమొప్పనునిచి
రంగనాథుని రామాయణము'

అక్షతములు

గీ గురుజనోక్తవిధానాను కూలబాల
నిజవివాహవిలాసంబు నిర్వహించె.
భోజుఁడప్పుడువేడ్కతో బుధసతీవి
తానములతోడ 'నార్ద్రాక్షతములు' జల్లె 'ఇందుమతీకళ్యాణము'

గీ అహిమభానుఁడుచనుదేర నస్తశిఖరి
సరవినర్పించు 'కుంకుమాక్షతములయ్యె'
పరిసరాతిపసంధాన భాసమాన
శిఖరసానుర్ఘురోద్ధూత శీకరములు 109 'కవికర్ణరసాయనము'

లాజలు

చ దనుజవిరోధిమీఁద నొక తన్వికరంబున 'లాజలెత్తి' చ
ల్లినసెరిపేణియీసున. బలెన్ విరిపువ్వులుచల్లె. 'పారిజాతాపహరణము'

ఉ. కంకణనిక్వణంబు మొగ కట్టగ గానిసియాడ రత్నతా
టంకవిభూషణంబులు వడంకఁ గుచంబులురాయిడింపఁగాఁ
బంకజనేత్రి గౌతముని పంపున 'లాజలు' దోయిలించి ధూ
మాంకునియందువ్రేల్చె దర హాసము రెప్పలలోనడాపుచున్ 'నైష'

లాజములు

ఉ పౌరపురంధ్రులిట్లు వసు పార్థివుఁగన్గొనవచ్చి మంగళా
చారమనోజ్ఞ 'లాజములు' చల్లిరి.. ...... 'వసుచరిత్ర'

ఆ రక్తమాంససహిత భక్తపిండములను। లసితలోహితార్క 'లాజములను'
సురనుబలియొర్చి మరగయాతుధానుర। ప్రముఖభూతములకు భంబులొసఁగు.
'అనుశాసనీకము.'

లక్ష—క అబ్బుర మబుబర మబ్రిం
బబ్బురము నటంచుఁ గవుల యనుమతివలనన్
నిబ్బరముగఁబలుకందగుఁ
గబ్బంబులయందునచల కన్యారమణా 105

అబ్బురము.

గీ రాజవీధులనొసఁగు నీ రాజనములు
కటికవారెచ్చరింప నక్కటికభూమి
వందిజనములువొగడఁ జెల్వొందిమిగులఁ
బురముసొత్తెంచె విజయుఁ 'డబ్బురము' గాను 'విజయవిలాసము.'

అబుబరము

చ తబిసివిగా వఁ జావునకుఁ దప్పితిఁగాకిదివేఁటపంతమా
'యబుబరపుం' దెరంగున బరాటవికాయతచాపవల్లరీ
నిబిడశరాహతంబగు వనేచరజంతువు నొక్కఁడీగతిన్
శబముపయిన్ని గుప్పెని శాత శిలీముఖమెట్టివెట్టినో 'హరవిలాసము.'

అబము

ఉ. విన్ననవేగుతామగల వింగకిలాతప్రునీడలెప్పకన్
వెన్నెలరాచరాలఁగని వెళ్ళనినీళ్ళమునింగియున్న వీ
మన్నులఁటంచుఁ జెంగెలు మాటికిఁదూపుల నేసినాటమిన్
మిన్నకచూచు 'యబ్రబడి' మెల్లనపోవుదు శ్ళపట్టుకున్.
'యయాతిచరిత్ర'

అబ్బురము

గీ. తప్పకుండఁగఁ బక్షపాతంబులేక
పంచిపెట్టెడువార 'లబ్బురము' గాన
యన్నదమ్ములమైయుండి యాకట మేము
మిమ్ము మము మీరు వంచిప మేరయగునె 'హరవిలాసము'

లక్ష——అ మొనసినీచవృద్ధ మూర్ఖశబ్దంబులు
నీచువృద్ధుమూర్ఖు నెరయనీచు
డనఁగవృద్ధుఁడనఁగ ననునొప్పుమూర్ఖుఁడు
నాఁగదనరుఁగృతుల నాగహార. 113

నీచ

క. అనిపలికినపలుకులకుం గినకోపముఁగదిరి 'నీచుఁ' గావునరుంకిం
చినఁగానిమెత్తఁబడిపొం డనిమనమునఁదలఁచియిట్టు లనియెం బెలుచన్.
'విరాటపర్వము'

ఆ విదురుఁడిట్టులనియె నిదియొక్కకార్యంబుఁ
గాఁగఁబూనియిందు రాఁగఁదగునె
దుష్టబుద్ధి 'నీచు' దుర్యోధనుండు నీ
మాటవినఁడుదురభి మానధనుఁడు, 'ఉద్యోగపర్వము'

మూర్ఖ.

చ అవినయబుద్ధివైహరికి నర్ఘ్యమయోగ్యమయంటినీవు 'మూ
ర్ఖపు' శిశుపాలయింకఁబలుకక వలసెన్ సభలోననున్న యి
యవనిపులెల్లనాతని దయంబ్రబవిముక్తులు వానిచేతనా

పంచజితులుం దదీయశర శార్ధులఁగా కొఱలయ్యె నప్పుడు. 'సభాపర్వము'

లక్ష—క వేయి పది వెయ్యి వేయనఁ
గోయిల కోవెలయనంగఁ గొమరొప్పంగా
నేయి నెయి నెయ్యి నేయనఁ
బాయకకబ్బములనిల్పు పర్వతనిలయా 1,4

వేయి.

ఉ 'వేయి' గజంబులుండఁబది వేలుతురంగములుండ నాజిలో
రాజులఁగూర్చిసజ్జనగ రంబునఁ బట్టముఁగట్టినట్టి యా
రాయకళింగగంగునరి రాయభయంకరు,జూడఁ వేడ్కనేఁ
బోయితిదమీనమాసమున పున్నమఁబోయిన షష్ఠినాటికిన్
'భీమకవిచాటుధార'

వెయి

క లెక్కలుపెట్టఁగవచ్చుం
జుక్కలుఁదద్భక్ష్యభోజ్య చోష్యాదులక
మ్మక్కమతి లెక్కయెక్కడి
దక్కడియొక్కొక్కకడి 'వె యారులు' సేయన్ 'బహులాశ్వచరిత్ర'

వెయ్యి.

క. అయ్యారే చెలులక్కడ। నయ్యారేగెలువఁజాలు నంగి రాజాన్నాన్
'వెయ్యారుల' లోసరిలే। రయ్యారుచిరాంగరుచుల నయ్యంగనకున్ 117
'విజయవిలాసము'

వే

గీ. ఇంతి 'వేగన్నులనుఁ' గాన డింద్రుఁడిపుడు
నీవిలాసంబు పెంపు వర్ణింపఁదరమె 118 'నైషధము.'

కోయిల

ఉ. ఆయలనాగవేణి మెరుఁగారుకటారికి మాసటీడగుం
బోయనవచ్చు నయ్యలరు బోఁడిపిరుందు సమస్తభూమికిన్
రాయలనంగవచ్చు నలరాజనిభాస్యయెలుంగుఁగట్టురా
'కోయిల' కంచుకుత్తుకల కుంబయుకాడనవచ్చునెచ్చెలీ. 119
'విజయవిలాసము'

కోవెల

సీ. యెలమావికొనయెక్కి తెలతెలవార్చి 'కో
వెల' పోటుఁగూకలు వెట్టెనేని. 'రాజశేఖరచరిత్ర'

నేయి

ద్విపద 'నేయి' కల్లును తేనె నెత్తురు పెరుగు
పాయసాన్నమును దర్భలు ప్రవాళములు. 120
'రంగనాథుని రామాయణము.'

నే

క. నావుడు సంజయుఁ డిట్లను। దేవా పాండవప్రియులుక దృష్టద్యుమ్నుం
డేవరవుమాటనైనన్। 'నేవాసి' ననగ్నిపోలె నిగుడంజేయుఁ 122
'ఉద్యోగపర్వము'

వ. కడమవి సులభము

లక్ష —ఆ ఎగ్గు నెగ్గు నాగ నేలిద మేలిదం
బనఁగఁ జామరములు నట్టుచామ
రలు ననంగఁ గృతుల నలరొందు ననిశంబు
భవభయప్రణాశ పార్వతీశ 123

ఎగ్గు

గీ. పుష్పఫలపత్రజలమ్మాత మూలశరీర। యాత్రనడుపుచుసన్మార్గ మధిగమించి
యొసఁగునివియెల్లనీకేల యెగ్గుఁ దలచు। వనితయావంతయావంతవలువదమ్మ
'వసుచరిత్ర'

నెగ్గు

గీ. చెప్పకుండినఁ గోపించి చిపికనెత్తి
చూలుకరుగంగ వ్రేయంగఁ జూచెగురుఁడు
వేల్పులాయిందుకు ఖిఁజేరి పరకఁ జెప్ప
నిజముఁ జెప్పినమఱినీకు 'నెగ్గు' లేదు 125 'కాశీఖండము'

ఏలిదము

క. బాలుఁడ నినమ్మిరిపుతో। 'నేలిదముగఁ' గలసియునికి యిదికార్యమెయు
తీ—లానలకణమించుక। చలదికాల్పంగనుగ్ర శైలాటవులన్ 125
'అరణ్యపర్వము'

ఎల్లిదమునకు.

క. తొల్లిటివలె నేవఁబోఁ। జెల్లనె మావారె పెండ్లిఁ జేసెదరిదిగో
'యెల్లిదమ' యందుబలి—తి। నెల్లిదముగఁగా దెతరిగి యేఁబై కొన్నన్
'విజయవిలాసము'

చామరము

ద్విపద కామరూపప్రారపుచే కొనియిరుగడల

రమణులు 'వింజామ రంబులు' వీవ 'రంగనాథునిరామాయణము'

చామరలు.

క. ఎడపకకూలుగొడుగులుం
బడగలుఁ 'జామరలు' గలయఁ బడిమూర్ఛితులై
పడియెడుదొరలకుమునుము
న్నొడఁగూడెడుమెత్తబరపు నెరపువహించెన్. 'కవికర్ణరసాయనము'

శా. సారథ్యంబువహింపభీముఁడుసిత చ్ఛత్రంబుగాండీవిచె
ల్వారంబట్టఁగఁ 'జామరల్కవ' విడన్... 'శాంతిపర్వము'

లక్షు—గీ. రమణతో నాంధ్రనామసంగ్రహమునందు
చెయివులకుచైవులంచువచించెపైడి
పాటిలక్ష్మణకవియగి పాటిసేయఁ
దగదుగదకబ్బములమహీ ధరశతాంగ 131

చెయివులు

శా. ధారాస్ఫారకఘోరవృష్టికమల ధ్వంసంబువాటిల్లినం
జేరంజోటొకటెందుఁగానక్రమం 'జెయ్వేది' భృంగావలిం
గారామారఁగనుద్ధరించెఁబోగడం గానొప్పదేనాఁగని
పారెంబస్ఫుటకందలీకఫనీ పామోదికాంతారముల్.

'ఎఱ్ఱాప్రగడ హరివంశము'

సీ. మరువకపూనెమై మరువువరూథిని,
'చెయ్వులన్నియుఁ' దకెక్కెఁ జిత్రరేఖ. 'వసుచరిత్రము'

ఉ. సింగంబుల్కనిబాలికల్దిరుగుచుం 'జెయ్వేది' మోదించు సా
రంగంబుల్దిరుగందపోవససతు లాగ్రిజీవముల్గోయుంటల్.

'ఉత్తరరామాయణము'

లక్షు—ఆ. తొడిగితొడియనంగఁ దోడ్కొనితొడుకొని
యొప్పుటయునుమఱియు నొవ్వుటయును
ననఁగఁగ్రుతులఁజెల్లు నహిరాజకేయూర
దురితదూరపీర పుణ్యవిహార 135

తొడి.

ఉ. వేఁక నెదిర్చియిట్లుకురు వీరులకుం బ్రమదంబొనర్చుచుం
దాఁకినకోర్థివేగసము దగ్రతనెత్తనిచూడ్కిఁజూచి పే
రాఁకలితోడనున్న జము నాకృతిభీషణరేఖయొప్పఁగా
వే్రఁకనినారసంబుఁ 'దొడి' క్రీడికడున్ దృఢముష్టినేసినన్. 'విరాటప'

గీ. వేడ్క 'దొడి'పూసికట్టియప్వీరటుహత్త
రంపుదోజనుపేరగొల్వుంపుబుద్ధి

క. ఆయుధమువిడిచియుండఁగఁ
సాయకగురుమీఁద చూడఁ జంపినకష్టో
పాయునిధృష్టద్యుమ్ను ని
మాయించియుకావి 'తొడిన' మరువేనూడ్వన్ 'కర్ణపర్వము'

సీ. ఉనికిఁగృష్ణునిచేత వినిపూసి 'తొడఁగట్టి,
కొలువిచ్చిమణిహేమ కుంజరాశ్వ 'శాంతిపర్వము'
తొడికొని

చ. ముడిగిముసుంగుతో వెనుక ముందునుజూడకవచ్చిలోనికిం
'దొడుకొని' పోయివేర్చిమ్రొడిన ద్రొబ్బిాపెంపుచుంబసిండికిం
జెడిగమువారదిట్టుకొని చీయనికేలునిబ్బరో[illegible]
గుడిపొలుదూరివెల్వడిరి క్రొ[illegible] సిగ్గు[illegible]ఁడన్ 'కవికంఠా
ఒవ్వడము

ఉ. 'ఒవ్వనివాడు' నవ్వమహి మోక్షతిపత్తసు[illegible] వీధికై
నెవ్వగబొందభూజనులు నిందయొనర్పఁగనేఁబొనర్పనీ
చివ్వకునీపగల్గమె యుఁ జేసినయీపనిగూడనీతికిన్
దవ్వగునేనినాయభిమ తంబొడఁగూడియునిష్ఫలంబగుఁ. 'ఆదిపర్వము'

క. 'ఒవ్వనివారల' యెదురన। నివ్విధమునభంగపడితి నేనింకజనుల్
నివ్వంగనేటి బ్రతుకుగ। నివ్వసుమతియేలువాఁడ నెట్లు చరింతున్ 142
'అరణ్యపర్వము'

లక్షు—క. బంగారనబంగరునా। బంగారముబంగరంబు బంగరువనఁగా
రంగుగకృతులంజెల్లును। గంగాధరవిబుధసస్య కలితాంబుదరా.

బంగారు

సీ. చదలేటి 'బంగారు' జలరుహంబులతూండ్లు,
భోజనంబులుమాకుఁ బుప్పుఁబోడి. 144 'నైషధము'

బంగరు.

చ. పసిడికురుంజులన్నెలఁగు 'బంగరుబొమ్మలఁ' జూచుదేవతా
ప్రసవసుగంధులన్ ధ్వజప రంపరఁబిల్చివివాహవీటికా. 'వసుచరిత్రము'

బంగారము

గీ. కలిగెఁబద్దియూరువన్నె 'బంగారమునకు'
పద్మరాగంబుతోడసం పర్కులబ్ధి 146 'కాశీఖండము'

బంగరువు

గీ. గురుతనూభవనాకు బంగరువుతోడ
వజ్రభూషలు వేయుతాల్పఁగవలయు 147 (కాశీఖండము)

ఇది శబ్దప్రకరణము.

మ. ఘనకారుణ్యకటాక్షు రాక్షసచమూగంధేభహర్యక్షుఁ, స
జ్జనసంరక్షణదీక్షుఁ బాలితసరోజాతాక్షుఁ శర్వాంబుజా
సనముఖ్యామరపక్షు దక్షసవనాంచత్రోటధతామాత్రిషయా
చనకప్రాంగణకల్పవృక్షు రిపుశిక్షాదక్షు నేత్రాక్షుఁ బ్రదా 148


గద్య. ఇది శ్రీమత్కుక్కుటేశ్వర వరప్రసాద లబ్ధకవితా సామ్రాజ్య ధురంధర ఘనయశోబంధుర కౌండిన్యసగోత్ర పవిత్ర కూచిమంచి గంగనామాత్యపుత్ర బుధజన విధేయ తిమ్మయ నామధేయ ప్రణీతంబయిన సర్వలక్షణసారసంగ్రహంబను కృతియందు ద్వితీయాశ్వాసము సంపూర్ణము



శ్రీరస్తు.

శ్రీపరమాత్మనేనమః


సర్వలక్షణసారసంగ్రహము.



తృతీయాశ్వాసము.



రేఫద్వయనిర్ణయము.



మద్ధరణీధరక ।
న్యామానసపద్మభృంగ నయగుణసంగా ।
సామజదనుజవిభంగా ।
కోమలఘనసీతావృతాంగ కుక్కుటలింగా ॥

వ. దేవా! యవధరింపు మింక రేఫఱకారముల ప్రకరణం బెఱింగించెద నందు రేఫంబు లెవ్వియనిన.

క. అరియప్పనమరిసింజిని । యరదంబరవాయియరిది యరగన్ననఁగా
వరయుటయరణంబనుపురి । కరుగుటయరిగెయును రేఫ లహిపతివలయా. 2

క. ఇరవనగనునికిపట్టగు । నిరువదియునునిదురనంగ నిరువ్వరనంగా
నిరవన్నెపసిడియిరసయు । నిరుగుసుమారనఁగ రేఫ లిభచర్మధరా.

క. ఊరులొడ్డుటయురియయాకుట
యురళించుటయురువడించు టురువలియనఁగా
బరగునివియెల్ల రేఫలు
శరదిందునిభద్రకాశ శైలనివేశా

క. ఎగరిబిచ్చకుచిత్తం । బెరియుటమేకెరువనంగ నెరక్రమింగెనుసా
మ్యొరవిమ్మొరపరికెమునా । బరువడినివి రేఫలయ్యె బాలేందుధరా. 5

ఆ. ఒరులనంగనన్యు లొండొరులొరిమెయు
నొరిమెకెయునుసొమ్ము లొరయుటిల్ల
మొరయుటొక్కరుండు నొరగంటరాచుట
రేఫలయ్యెధవళ వృషతురంగ 6

సీ. కరివాడితూఁపులు కరిసేముకృషిపైడి,
గరగుటకరణియు కరువలియును
కరవాలుఖడ్గంబు కరకలుకరకరి,
క పత్రనబోర కనికరంబు
కరకరగాఁగిలుట కరమొప్పుటయుకూడు,
[illegible] కరవటంబు
కరిగొఁగొటయుం [illegible],
కొరగబారినమునువాఁగ బరగునట్టి

గీ. పలుకులందెల్ల బరికింప ప్రౌఢకవుల
యనుమతంబునలఘురేఫ మరియుండు
గురుతరోల్లాసకీరిశాపురనివాస
శారదధవళాంగకీర్తిమకుట శేషలింగ 7

సీ. గరితపత్నివతి గరితయును మేను,
గరుదాల్చుటయుఁ బెండ్లి గరగరికి
గమనతనంబును గరిమియు గరపచే,
ల్గిరగిరవాఁగియుంట గురుగుగూర
గురబోతుపవరపు గురుజా గురవింద,
గురువులువారుట గుగ్గురోడ్డు
గురుగులుపిడతలు గొరవంకపిట్టలు,
గొరగొరనడచుట గొరిజమోపు

గీ. వాఁగదగుశబ్దములయందు నలువురిలోను
నట్టివన్నియుంలఘురేఫ లగుచునుండుఁ
బన్నగాధీశకేయూర భవవిదూర
కుముదహితకోటిసంకాశ కుక్కుటేశ 8

క. చిరుగుటచిత్తరుబొమ్మలు
చెరువులుచెచ్చెరయుఁగోక చెరగులుచేటం
జెరుగుటజెరువుటచొరవయుఁ
జొరకుండుటరేఫలయ్యె సుమశరహరణీ

సీ. తరచియాడుటయేటి తరగలుతరతర,
తరములచుట్టలు తరముగాఁగామి
తరిచిఁమజ్జిగ తరువాయిదేహంబు,
తరలబారుటయును తెరబడియును
తిరుగాటతిరియుట తిరుగఁగమ్మరనుట,
తెరతెరవచ్చుట తెఱవృతోఁచు
తెరలుకట్టుటరెంపు తెరగలు తెరలగు,
తెరలగాగిన నెఱ్ఱ తారయుటయును
గీ. తొరగుటయునుపలుకుల దొరలియున్న
వన్నియునరేఫలకివు లెన్నచుఁగ్రోలు
భూనుతవిలాసపేరికాపురనివాస
కుముదహితకోటిసంకాశ కుసుమ ఓ 10
గీ. దరికొనుటదర్ది దొక్కుట ...
దురముదురటిల్లుటయుందురి దూరసెసుగుట
దొరయుదొరకించెదొరలుట దొరకొలుపుట
దొరసుఁయువారకుటరేఫ లుగభూష 11
క. నరములనను మూలనఁగా నెరపుటయుఁ నెరియనఁగ నెరసుపంగా
నెరసుట నెరసినతలయనఁ బరగు రేఫంబులగుఁగ భావజదమనా 12
సీ. పరువులువెట్టుట పరిచను దెంచుట,
పరపుటనించుట పరిపుపిపు
పరిపడిపరువడి పరిమార్చుటమ్ముగలు, పరగించుటయును ...
పరుసదనంబును పురపురిబొక్కుట,
పురికొల్పుటయుపుక్కై పురుగుతినకుఁ
బురుడేవ్వఁడనుటయుఁ బురటాలుగుమ్మడి,
పెరడాలపెరుగుపే స్వైరగుటయును
గీ. పొరుగుపొరిగొంటపొరిఁబొరి పొరలుటయును
పొరలుపొరిబొచ్చమునుమరి పొరిగరుఁగుట
యాదిగాఁగలశబ్దంబు లందురేఫ
లమరియుండును శైలకన్యాధినాథ 13
గీ. బరులుబరిమెనుబరిగట్టె బరద్మబరువు
బరువసంబమబరుజులు బిరుదుబిరుసు
బురదబురబురబొరగుట బెరయుటయును

చెరకుబోరసుమరేఫమన్కి లురగహార 14
గీ. మరులుమరియోదమరలుట మిరియములను
ముదవుమురమురలానుట మురియుటయును
మరుగుననియెలమెరమెర మొరపనేల
మొగమమెరయుటరేఫలు గిరినిశాంత 15
ఆ. రచ్చజాలాడి రమ్మంటరింకెలు, రమణరవణిరంతు రహియురంగు
రిత్తయాటర్రెంపా రెట్టవెట్టయున, రొదయు రేఫలయ్యె మదనమథన.
గీ. వరవు నరవులువరవ్వ ల్వరియువరిగ
నరుగనిగి రబోవ్రట విరియుటా భూను
విరియజల్లుటవి సలును విరివిచెరవు
నాగసుమ రేఫలైయొప్పు గరళకంఠ 17
గీ. సరసుమ్ముటసరసరల్ సరసుగోనమి
సరగరుచుటసరసను సరవిసరిగె
సిరిసురటిసురెసురుగుట సెరబడియును
సొరదియును రేఫము లుధరా ధరనివేశ. 18
క. హరిగాణకు తెలివారునగ! నరయగహంగు మంజిముత్తి యంబుబొంగుం
బరికింపగ రేఫములగు! గిరితనయాధీశ గగనకేశ మహేశా. 19
సీ. దకె, రజక్కర ముకెర్రముప్పరా, నలువుగపయివురు నగరుతొగరు
జేగురుతొలకరి చీపుగబంగరు, మాతుణారు నెత్తురు దుదురుకుదురు
తలపరిజాదరి తనరుటదేవర, కొబ్బరిపెరవరి యబ్బురంబు
క్రమ్మరతామర కనరెవ్వరియ్యరు, వివరముమోహరం బిపురుసపురు
గీ. డిప్పరంబును పొగరును చప్పరంబు
వేగిరం బోగిరంబును చెదురు కదురు
నదరు మొదలగు పదముల తుదలగొన్న
రేఫలగు దండు పార్వతి ప్రియమహేశ.
క. ఇవితురుచలపై రేఫలు! భువి నెన్నగనింక దీర్ఘములపై రేఫల్
వివరింతు జిత్తగింపుము! కువలయమిత్రోత్తమాంగ కుక్కుటలింగా. 21
క. ఆరుటనిండుట యారెకు! లారాటం బారగించు టారటమెదలో
నారయుట రేఫలయ్యెను! క్రూరాహితమదవిభంగ కుక్కుటలింగా.
క. కోరికెలెత్తుట యూరెలు! నీరేడుజగంబులందు నీరననిరదౌ
నీరసమీర్ష్యముదానం! బీరేయున రేఫలయ్యె నిభదైత్యహరా. 23
క. ఈరనగగాత్రిమనామం! బూరార్చుట యూరకుంట యును రేఫములా

నేరియన నేరికియన। నేరాయన రేఫలయ్యె నిందువతంసా, 24

క ఒరసిక యొరసిల్లుట। యొరచుకొనుటొరెమిడుట యోరియనుటల్
ధారుణిలఘురేఫములగు। గౌరీహృత్పద్మభృంగ కంధిశిషంగా 25

సీ కారులు కర్రలు కారుమేయంగులు, కారించుటయునుమ కారాకుపంట
కారాకులునుపట్టు గారుకారాటము, కూరుకునిద్రచే కూరుటయును
కూరిమియమ్మెలు గూరనేయుటమన్నం, గూరుటయునుతోట కూరనెనరు
గూరిచియుండుటం గూరుటపొగలుట, కేరుటకోరడి కోరికయును

గీ. కోరునాంబన్ను వెట్టుట కోరగిన్నె। పందికోరాడుటయునవం బరగునట్టి
నుడువ్రలందెల్ల రేఫము లడరుచుండు। శమితకీనాశ నగతనూ జాహృదీశ.

క గారాముగారవట్టుట। గారాబము గారవంబు గారెలునాగా
గారయనందరువిశేషము। గోరులనన్ రేఫలయ్యె గోపతిగమనా 27

సీ చీరికిఁగొనకుంట చీరలుఁ గోకలు, చీరుటపిల్చుట చిందుటయును
చూరయునఁబోడి చూరీలుచేరుట, చేరచేరుచుకొంట చేరికయును
చేరువపోరిగును చెంతయును త్రెంపు, చేరునురేఫలై చెలఁగుమరియు
తారసిల్లుటయును దారుదారనుటయుఁ దీరనిక్కనదియుఁ దూరుపుదెస

గీ తేరనరథంబుతేరకు తేరగంజి। తేరుతేరోరియాచటికే తేరఁబోకు
తోరమైయొప్పసందిటి తోరమనెడు। పలుకులెల్లనురేఫముల్ పార్వతీశ.

ఆ దారిఁజనుటపట్టు దారముదూరులు, వలుకుటయును దోర బచ్చుశిలలు
దోరవెట్టుటయును దోరుటయునుదోర, గల్లురేఫలయ్యె గరళకంఠ 29

గీ నారచీరలుసింగాణి నారిపోర। నీరుగుటచచ్చుటగుఁదేట నీరునాఁగ
నేరుపునుగంగనేరెడు నోరనఁగ। బరగునవియెల్లరేఫలు ఫాలనేత్ర. 30

క. పూరేడుపూరిపెరుగుట। పేరెదపేరెములుపూస పేరుంజేరుం
బేరుంబోరచిపోరుః। బోరామియుఁబోరితంబు భువిరేఫలజా 31

ఆ. బారబారిబారు బీరము బూరుగ, బూరిటేలుటబూర బూరిదేర
ములును బేరజంబు బోరగిలుఁ బోర, బోయగొండరేఫ ములుగిరీశ 32

గీ. మారిమసఁగుటమారేడు మారటవారి। మారుతురనంగరిపులువే మారుమీరు
మూరమేరయు మోరయు మ్రోరతోపు। ననెడునుడువులుఘురేఫలగును త్రేశ

సీ. రాణిరాణించుట రాయిడిరాయఁడు, రాచూలిరాయంచ రాపాడియును
రాములకుపండులు రాముర్రాగిల్లుట, రారాపురాచుట రావిమాని
రాణువరాయుట రాఁజుటరాలుట, రామిరావట్టుట రాచబంటు
రీతిరూపుటరూక రేయిరేగుటరోఁత, రోయుటవెదకుట రోవెలంది

గీ. రోలురోకలిరోజుటం చోలిఁబలుకు। పలుకులన్నియురేఫలై పరగుచుండు

కుధరజాసంగకలశనీ రధినిషంగ। ఇబదనజభంగశ్రీకకుక్ష్ఠేశలింగ. 34
క. దారనికోపమువారక్షు। వారించులవారువఁబ్బువారకులునుకూ
డ్వారుచుటవారకంబును। వారునీరనెశతీరు వలురేఫలజా
గీ. సారెలునుపెళ్ళిసారెవే సారుటయును।
సారెలునునూరెలునుసేరు సైరణయును
సరవిసారణగడ్డును సౌరునాఁగఁ
? రగునివిరెుల్ల రేఫలం బరశిరోజ 36
క ఇదిరేఫప్రకరణమ్మిఁక। ముదమొదవఁగశకటరేఫ ముల తెరగెల్లన్
విదితంబుగనెఱిగించెద। సదమలమతిచిత్తగింపు జగధీశశివా. 37

శకటరేఫ ప్రకరణము.



క మేరచెడకుండరేఫఱ। కారంబుల తెరఁగెఱిఁగి కబ్బంబులలోఁ
గూరుపవలయున్సుకవులు। సారెకుదద్భవములవి చారించిశివా 1
ఆ ఎన్నిలక్షణంబు లెఱిఁగినరేఫలు, గడిఱాలునెఱుఁగ కుండునట్టి
కవికవిత్వమెల్ల గవ్వకుఁగొఱగాక, కొఱఁతఁజెందురజిత కుధరనిలయ 2
సూ " నాస్యేషాం వైధర్మ్యంలఘ్వలఘూనాఁరయోస్తునిత్యంస్యాత్ ",
వ అని వాగనుశాసనుఁడు చెప్పినాడు గనుక
గీ. జ్ఞాతివైరంబులందిపాత్రి సంబులందు। వి।శమములం ద దమలోన వేఱుగలిగి।
దేవదానవుల్లట్లనఁదెలుఁగులందు। మించిఱేఫఱకారముల్ మెలఁగుగృష్ణ
ఆ సారదిభోజనకన్య నరదఁబుపైనిడి, రెయిదెచ్చెననఁగ రేఫమయ్యె
మఱఁదియవకసిగ్గు పఱచిరుక్మిణిజాల। అట్టిపఱచెననఁగ ఱాము కుంద 4
వ అని ముద్దరాజు రామన్న చెప్పినాడు
ఆ అజ్జులాడియాగి ఱాపడిసభలోన, ఱేసిపోరిలోన ఱిచ్చఁబోఱని
ఱెన్నమడుగుపుడమి ఱేలనేలనుతింప, మనకువిశ్వనాధుఁ డొనరియుండ
వ. అని పెద్దిరాజు చెప్పినాడు
ఆ. మరునితండ్రిలోక మహితుఁడుయాదవ, రాజసింహుడార్త రక్షకుండు
ఱాగవేలంపనఁగ ఱంపిల్లునెకట్టి, వళ్ళునాగనిట్లు వనజనాభ 6
వ అని యనంతుఁడు చెప్పినాడు అటుశలెనే మహాకవులు రేఫఱకారములు
గలియకుండం బ్రయోగించినారు.
గీ. దేవదానవుల్లట్లవి ద్వేషమెుప్పడుం। గలిగియుండునురేఫఱ కారములకు।
వట్టుగావునదిగలి యంగనీక। కావ్యములఁగూర్పవలయును తక్కువలెఱింగి.

క. నన్నయభట్టాదులుకృతు। లన్నిలిపిం లక్ష్యములను లక్షణము లెఱుం
గన్నేరక యీకల్లని। యెన్నుదురా కొందరించు కేమియనజనున్. 8

క. వెల్లంకి తాతయార్యుఁడు। తెలముగా శకటరేఫ దీర్ఘంబులపైఁ
జెల్లదని పలికెఁ నిదియుఁ। గ్ల[illegible] ప్రౌఢ కవిసమ్మతులన్ 9

ఆ. పదము మొదల [illegible] దక్షకంబులు, రేఫకాని శకట రేఫకాదు,
నిక్రమమున సుగుణ [illegible]కనివేంక, టార్యవరుఁడు చెప్పె సదిహళ్లక్ర—

ఆ. పదము మొదల [illegible] తుది గురురేఫలు. గలిగియుండుఁ గృతుల గాటముగను,
తెలియవలయు దీని తెర గెల్ల సుకవులు। తేటపఱచువిధము త్రిపురమథన.

క. కగచజతదనలపబమలు। పగపఁ లన్ ద ఇ ఏ ఓల దక్కఁ గనెందున్
మిగిలినవర్ణములపైఁ దగ[illegible]గడబడి[illegible]లు ధ[illegible]పతిమితా?. 12

లక్ష్య — సీ. ఆఱవ అఱ గఱ లఱ మఱ యఱచుట

యఱు[illegible] యఱ[illegible]య్యి యఱపుకొనుట

యఱకటబెట్టుట యఱమఱ [illegible] అఱేక,

యఱువు[illegible]కుప్పసం బఱుగులఱెసె

ఎఱుఁగుట తెకు[illegible]వ యఱవదియఱపోర,

[illegible]ఱఁగాతెంఎల్లఱ [illegible]ఱపడి

యఱకమ్ముటమఱంటు లఱవట్టు దాఁపి విట్టు,

లఱకమ్మ[illegible] మఱుగకుంట

గీ. యఱుటతెఱుగుటయ్యెరా పఱపాలుపఱ
క్రచ్చఱయుననివియెల్ల నచ్చుమీఁద
శకటరేఫలు రాజతాచలనివేశ
భవవియత్కేశ పార్వతీ ధవమహేశ 13

వ. ఇందులో అరచెయ్యి అరకాలు ఆరవది యనునప్పుడు అర యనుట రేఫఱ కారములు రెండున్న య్యేటట్టుగాను మహాకవులు ప్రయోగించినారు. అందుకు ఉదాహరణము

రేఫయగుటకు

క. 'అరకాలు' ముల్లుగొనకిదె। తిరిగిరఘుస్వామియేఁగు దెంచున్నదిలోఁ
దరుణీ వెలువకువిపినాం। తరమున ననువిడిచిపోవ దగదిక నాకున్ 14

'రామాభ్యుదయము'

క. 'అరపైకంబును' జేయుని। హరివాసరమునకు నైనిజాత్మజుఁడునుమన్
గనివాలు చేతఁబూనిన। కరణియినుపమొలకు మేడ గాల్పుటసుమ్మీ 15

'రుక్మాంగదచరిత్రము'

సీ. 'అరవిరు' గొప్పుల విరులవాసనకుఁదో,
రేవ్రుటూర్పుగాడ్పును పోఁవుగాఁగ 'కళాపూర్ణోదయము'

క. గరివంకబొమలపైఁగ। స్తురిఁదీర్చినతిలకరేఖ సుదతికిఁబోలెన్
మెఱుఁగుఁవెడవింటఁదొడిగిన। 'యరవిరిములుకల్లి' గల్వ యమ్మునుబోలెన్.
'కవికర్ణరసాయనము'

చ. 'అరవిరి' గుత్తులంబొలిచి యల్లనగాడ్పులసోఁగుసీరతన్
దరహసితోదయంబున... 17 'ఉత్తరరామాయణము.'

క. 'అరచందమామ' నేలిన
దొరగానెన్నుదురునెన్ను దురుబిత్తరికిన్ 18 'విజయవిలాసము,'

సీ. కరువలిసుడియమి గదలకయున్నొందు
'నఱవిరిదమ్ముల, మఱకఁదొగడి 'విరాటపర్వము'

శకటరేఫ

క. పిఱుదఁగుఱఘగణీపతి। 'యఱవేతం' బాణములుగ నరినృపతిబలం
బూఱుతెఱవముందటంబే। ర్గొఱలుట విత్తఁ నఁబెట్టి కొనిహరియించున్.
'స్త్రీపర్వము'

క. అఱపులుడిగిపోపోని। 'యఱవేతం' బళ్ళుచచ్చినప్పు సమమ్మం
గఱచెపవుగానితగునెడ। మొఱఁగుదరదియెట్టిదైన ములువినిమోడినో.
'కళాపూర్ణోదయము'

క. 'అఱబోర' కుచుచచేతులు। నొఱవశరీరంబుగలిగి యొరులకుఁజూడం
గొఱగాకుండెయుమన్మధు। నొఱపులఁబడియెడునితండు యువతీప్రీతిన్.
'అరణ్యపర్వము'

క. 'అఱవడి' కోటులుకపివరు। లుఱకజగత్రయమునొకట నువ్వెత్తుగొనన్
దఱిగొన్నయట్లనవఁగ। నెఱసిరుమారుఁడరుగుదెంచి నృపవరుఁగనియెన్.

ద్విపద 'అఱగా' నులసియాడ సలసియానముల
మెఱుపుగోయిలతలై మెయిదిగెలాలయు 24
'రంగనాథునిరామాయణము'

క. ఉఱికిభుజాయుద్ధమునకుఁ। దఱమినఁగైదువులువిడిచి దట్టించుచుఁబి
'ట్టఱచేత' బిట్టుచరచిన। నొఱిగొఱిగియతండునతని యురుమస్తకముల్.
'భాస్కరరామాయణము'

లక్షు.—క. ఇఱియుట యిఱికిగొనుట కూ
డిఱిసిచనుట యిఱకటంబు నిఱులనఁజీఁక
ట్లిఱుకును గ్రిక్కిఱియుట బం

8

డిఱుసును గురురేఫలయ్యె నిభచర్మధరా 28

వ. ఇందులో నిరులు చీకట్లనుటకు గురురేఫకు న దాహరణ చింత్యము
లఘు రేఫయగుటను.

సీ. ఇసుక వెట్టిన నేల నేఁచి యుఱ్ఱాకుంశులఁ,
జోరనీకి దట్టమై 'యిరులుగవయ' 'మనుచరిత్ర'

సీ. కన్నులపండువు గ్రహసార్వభౌముండు,
సురలయాఁకటిపంట 'యిరులు దాయ' 'నైషధము'

క. 'ఇరులుబలియు' సునునలు ఱులు। కరమరుదై కరసుఁగట్టి కద సివకరణిం
బరగఁగదో మండుకాటుక। కరవటమునంబోలె నిజ్జ గంబుఁ దనర్చెన్ 29
'యయాతిచరిత్ర'

చ. పెరిగినయీ శునన్ నెమలి పించములన్ బురివిప్పఁ బోలు నీ
సరసిరుహాక్షి వేనలికి సాటిగనిల్వఁగనోడి చొచ్చెనిం
దిరశరణంబు ఖేటిగమి నీలమలింద్రునిపేరుగాంచె పె
'న్నిరులు' గుహాశ్రమంబుఁగని యెన్నెరిగల్గినవారికో ర్తురే 30
'శృంగారషష్ఠము'

సీ. నిండుఁజందురునవ్వు నెమ్మొమునిరితోడ
'నిరులు గ్రమ్మెడు' వేణి భరముతోడ... 'కళాపూర్ణోదయము'

లక్ష.—గీ. ఊఱడు గైకొన డుఱుకుట యూఱుములుఱక
యుఱిది బిగ్గఱ యుఱుమిక్కు టుఱుపుకొంప
లుఱియుటుఱుకఱియుఱియయు నుఱని తెగువ
యుఱుతపిల్లలు బండిఱా లురగహార. 32

క. ఎఱకలు తెక్కు తెఱంగుట
రొఱపఱికెంబెఱుకువాఁడు నెఱపెఱఁగుట సొ
మ్మొఱవిడుట యొఱచు మాంసం
బెఱికతయును బండిరాల హీనవిభూషా 33

వ. ఇందులో నెఱవనుట రేఫఱకారముల రెంటం జెప్పినాడు. ఱకారమునకుదా
హరణచింత్యము.

రేఫము.

చ. 'ఎరవుగఁ' జూడఁజాగె వారి కోతుణ బిన్నటనాటనుండియుం
బరిచితిబూని మంజూగతి మాధురియున్మృదువాగ్విభూతియు
న్వరుస నెల్పి... 34 'వసుచరిత్ర'

క. ఇమ్ముననరేశ్వర మాతుర। గమ్ముల నీకార్యమయ్యెఁ గాదె కడులో

